మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శనివారం 11 ఏప్రిల్ 2026 పేజీలు : 16

# హుకుంపేట పంచాయతీ స్థలం..
# కబ్జాకు సర్వం సిద్ధం!



- మొదట హెచ్చరిక బోర్డు తొలగించారు
- ఇప్పుడు ఆ బోర్డు కు సంబంధించిన ఆనవాళ్ళే తీసేశారు
- పంచాయతీ ఆధీనంలో ఉండాల్సిన స్థలంలో నిర్మాణ సామాగ్రి..
- మరికొద్ది రోజులు పోతే..ఆ స్థలం చేతులు మారుతుంది..
- నిద్రావస్థలో పంచాయతీ అధికారులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** పంచాయతీ ఆధీనంలో సురక్షితంగా ఉండాల్సిన స్థలాలు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోలేని నిద్రావస్థలో పంచాయతీ అధికారులు ఉన్నారు. కుంభకర్ణుడిలా నిద్రపోతున్నారు. ఇంట్లోకి వచ్చి సర్వం దోచుకుపోయినా లేచి అదలించలేని పరిస్థితిలో పంచాయతీ యంత్రాంగం ఉంది. రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట గ్రామ పంచాయతీకి చెందిన సామాజిక స్థలం (పార్కు కోసం) కేటాయించిన స్థలంపై ఇప్పుడు భూ బకాసురుల కన్ను పడింది. అంతకు ముందు ఆదర్శ నగర్ పార్కుకు సంబంధించిన స్థలం కబ్జా చేసేందుకు పెద్ద స్కెచ్ వేశారు. స్కెచ్ వేయడమే కాదు..కొందరు బహిరంగంగా విక్రయానికి సిద్ధపడ్డారు కూడా. ప్రజలంతా సమిష్టిగా ఆ ప్రయత్నాన్ని ప్రతిఘటించి, తిరిగి పంచాయతీ ఆధీనంలోకి తీసుకు రావడానికి ఎంతలా ప్రయత్నించాల్సి వచ్చిందో హుకుంపేట గ్రామస్థులందరికీ తెలిసిందే. తమదే ఆ స్థలం అని చెప్పుకోవడానికి హుకుంపేట పంచాయతీ అధికారులు మూడు చెరువుల నీళ్ళు తాగాల్సి వచ్చింది. కోర్టులు, ఆధారాలు.. కబ్జాదారుల చెర నుంచి తమ స్వాధీనంలోకి రావటానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. ఆ తరువాత పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయించి..ఒక హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

ఇదొక అనుభవం. భూ బకాసురుల చెర నుండి మళ్ళా ఆ స్థలం బయట పడాలంటే, తమ ఆధీనంలోకి రావాలంటే ఎంత కష్టమో హుకుంపేట పంచాయతీ అధికారులు స్వయంగా అనుభవించారు. అయినా ఇంకా

మిగతా 2

---



## మాజీ మంత్రి యనమలను పరామర్శించిన మంత్రి లోకేష్

**కోటనందూరు (మనసులో మాట) ఏప్రియల్ 10..** మాజీ ఆర్థిక మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడుకు తెలుగు దేశం పార్టీ అగ్రనేతలు ఫోన్లో పరామర్శించారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యులు యనమలకు స్టంట్ వేసిన నేపథ్యంలో యనమల ఆరోగ్య పరిస్థితిపై టీడీపీ నేతలు అడిగి తెలుసుకుంటున్నారు.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఇవాళ ఫోన్లో యనమలను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి యనమలను అడిగి తెలుసుకున్న లోకేష్ తొందరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడ యనమలకు ఫోన్ చేసి పరామర్శించారు.

---

కాకినాడ జిల్లాలో

## భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

### రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేస్తున్న జిల్లా పోలీసులు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ వారి ఆదేశాల మేరకు మార్చి 2026 నెలలో మొత్తం 442 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి మెజిస్ట్రేట్ వారి ముందు హాజరపరచగా వారిలో 312 మందికి జరిమానా విధించారు. వారిలో 309 మందికి 10 వేల రూపాయల చొప్పున, ముగ్గురికి 5 వేల రూపాయల చొప్పున మొత్తం 31,లక్షల 5 వేల రూపాయల జరిమానా విధించగా, మిగిలిన 130 కేసుల్లో జైలు శిక్షలు విధించారు. వాటిలో 32 కేసుల్లో ఒక్కో రోజు చొప్పున, 48 కేసుల్లో రెండు రోజులు, 26 కేసుల్లో మూడు రోజులు, 6 కేసుల్లో నాలుగు రోజులు, 17 కేసుల్లో ఐదు రోజులు, ఒక కేసులో 7 రోజులు జైలు శిక్షలు వేసినారు. మోటార్ సైకిళ్ళు మరియు ఇతర వాహనాలు నడిపే వారంతా అప్రమత్తంగా ఉండాలని, మద్యం త్రాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాలు జైలు శిక్షలు విధింప జేయడమే కాకుండా, తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే వారి వాహనాలను సీజ్ చేసి, లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రమాదాల నివారణలో మనమంతా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, అప్పుడే భవిష్యత్తులో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించవచ్చని పిలుపునిచ్చారు.

---

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- ప్రతి ఓటరికి సమాన సేవే లక్ష్యం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 30వ డివిజన్లో రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

మిగతా 2



---



### వికసిత్ భారత్ లక్ష్య సాధనలో

## యువత పాత్ర కీలకం

- దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి..
- సమాజ శ్రేయస్సుకు విద్యార్థులు కృషి చేయాలి
- మీ విజయమే దేశ విజయానికి పునాది కావాలి
- ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాన్ని సాధించటంలో యువత పాత్ర కీలకమని, దేశాభివృద్ధిలో భాగస్వాములై సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాజానగరంలోని నన్నయ విశ్వవిద్యాలయం 16వ, 17వ స్నాతకోత్సవానికి రాష్ట్ర ఛాన్సలర్ గా గవర్నర్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ మహేంద్ర పీ లామా, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ ప్రసన్న శ్రీ, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, - మిగతా వార్త 2లో



# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** నగరంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 30వ డివిజన్‌లోని బెస్తా వీధి, గొల్ల వీధి, రజక వీధిలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. పందిరి మహాదేవుడు సత్రం చైర్మన్ రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. గత ఐదేళ్లలో ఈ మూడు ముఖ్యమైన వీధుల్లో నివసిస్తున్న ప్రజలకు వైసీపీ వారు కనీస సౌకర్యాలు కూడా అందించలేదని విమర్శించారు. రాజకీయ పరమైన కారణాలతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన పరిస్థితిని గుర్తు చేశారు. “తమకు ఓటు వేసిన వారికే కాదు, ఓటు వేయని వారికీ కూడా సమానంగా అభివృద్ధి చేయడం తమ బాధ్యతన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, తర్వాత ప్రజల సేవే ధ్యేయమని“ స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా 510 మీటర్ల సీసీ రోడ్లు, 1020 మీటర్ల డ్రెయినేజీలు నిర్మించనున్నారని, పనులను ఒక నెలలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీల సందర్భంగా ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ప్రజలు ఆశీర్వదించిన కూటమి ప్రభుత్వం అభివృద్ధిని వేగవంతం చేస్తోందన్నారు. చర్చిపేట, మేదర్పేట వంటి ప్రాంతాల్లో కూడా గతంలో నిర్లక్ష్యం చేసిన డ్రెయినేజీ సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఇంకా మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. “అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్యే ఉంటాం. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా వినియోగించుకుంటూ అందరికీ సేవ చేస్తాం” అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. అనంతరం పలువురిని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చిన్నరాజు, కర్రి కాశీ, స్థానిక నాయకులు దొండపాటి కృష్ణఫర్, ముసిలి రామకృష్ణ, ఎరకా కొండబాబు, బుడంపర్తి నాగేశ్వరరావు, పట్నాల సుబ్బారావు, కాంట్రాక్టర్ చౌదరి,అధిక సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## మహిళల భద్రత పై ఉపాధి హామీ వర్కర్స్ కు అవగాహన



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 10..** జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న వర్కర్స్ కు శుక్రవారం జగ్గంపేట ఎస్ ఐ టి.రఘునాథరావు సైబర్ నేరాల నివారణ పై అవగాహన కల్పించారు. ప్రజలు అవగాహన లోపంతో సైబర్ నేరాలకు గురవుతున్నారన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాం అంటే ఎటువంటి వివరాలు చెప్పరాదని వివరించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. మహిళా హక్కు చట్టాల కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకం






- మొదటి పేజీ తరువాయి గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, కిమ్స్ అమలాపురం చైర్మన్ కేవీవీ సత్యనారాయణ రాజు , ఎంఎల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే లు బత్తుల బలరామకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ లక్ష్యం, కృషి, పట్టుదలే విజయానికి మార్గం అని యువతకు సూచించారు. విద్యార్థులు తమ కృషి, పట్టుదలతో ఈ ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారని అభినందించారు. విశ్వ విద్యాలయం వారికి సమగ్ర విద్యను అందించి, భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లు జ్ఞానం మాత్రమే కాకుండా స్వతంత్ర ఆలోచన, విశ్లేషణాత్మక దృష్టి అవసరమని, విద్య మనలో విశాల దృష్టి, సహానుభూతి పెంచాలని సూచించారు.

నన్నయ్య సాహిత్యం-జీవన విలువల పాఠమని,

తెలుగు తొలి కవి నన్నయ్య రచించిన మహాభారతాన్ని ప్రస్తావిస్తూ..అలిగిన నలుగక, యెగ్గులు పలికిన మణివిన యట్లుడకోపాన్ని అదుపులో ఉంచి, అవమానాలను పట్టించుకోకుండా ప్రశాంతంగా ఉండే వాడే నిజమైన ధర్మజ్ఞుడు అన్నారు. “తింటే గారెలు తినాలి, వింటే భారతం వినాలి” అనే భారతీయ సంస్కృతి విలువలను జీవితంలో అనుసరించాలని విద్యార్థులకు సూచించారు.

**విజయానికి మూడు మూల సూత్రాలు..**

గవర్నర్ తన ప్రసంగంలో యువత విజయం కోసం మూడు ముఖ్య అంశాలను తప్పకుండా వారి జీవన విధానంలో ఆచరణలో చూపాలన్నారు. లక్ష్యం నిర్ధారణ, కఠిన శ్రమ, అచంచల పట్టుదల..ముఖ్యం అన్నారు. జాతీయ విద్యా పాలసీ (ఎన్ఈపీ) -2020 విద్యలో విప్లవాత్మక మార్పులు ద్వారా ఉన్నత విద్యలో డిజిటల్ మార్పులు, మల్టీడిసిప్లినరీ విద్య, రీసెర్చ్ అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. విద్యా వ్యాప్తి నేపథ్యంలో 2035 నాటికి 50 శాతం గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో లక్ష్యంగా పెట్టుకున్నట్లు, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్, మల్టిపుల్ ఎంట్రీ-ఎగ్జిట్ విధానం వంటి సంస్కరణలు విద్యార్థులకు ఉపయోగకరమని గవర్నర్ వివరించారు. “వసుధైవ కుటుంబకం”- భారత సంస్కృతి సందేశమని,

భారతీయ సంస్కృతిలోని “వసుధైవ కుటుంబకం” భావనను ప్రస్తావిస్తూ ప్రపంచాన్ని ఒక కుటుంబంగా చూడాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ప్రతిపాదించిన వికసిత భారత్ 2047 లక్ష్యాన్ని సాధించడంలో యువత పాత్ర కీలకమని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. స్నాతకోత్సవంలో పట్టాలు అందుకున్న విద్యార్థులు సమాజ హితం దృష్టిలో ఉంచుకుని తమ బాధ్యతలను నిర్వర్తించాలని గవర్నర్ ఆకాంక్షించారు. “మీ విజయమే దేశ విజయానికి పునాది కావాలి” అని తెలియ చేస్తూ చివరగా, విశ్వ విద్యాలయం త్వరలోనే దేశంలో ప్రముఖ విద్యా సంస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముఖ్య అతిథి ప్రొఫెసర్ మహేంద్ర పీ లామా మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రాధాన్యతను, వాటి పాత్రను విశదీకరించారు. 2006లో స్థాపితమైన ఈ విశ్వవిద్యాలయం తక్కువ కాలంలోనే పెద్ద స్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. పట్టభద్రులైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యానికి ఆద్యకవి అయిన నన్నయ్య భట్టరాక పేరును ధరించిన ఈ విద్యా సంస్థ, సాంస్కృతిక వారసత్వం, ఆధునిక విద్యా ప్రమాణాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రస్తుతం ఆరు జిల్లాల్లో 390 కిపైగా అనుబంధ కళాశాలలతో లక్షకు పైగా విద్యార్థులకు విద్య అందిస్తూ రాష్ట్రంలోనే అతి పెద్ద విశ్వ విద్యాలయంగా నిలిచిందన్నారు. తాను 2025 ఫిబ్రవరిలో వైస్-చాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి విశ్వవిద్యాలయం ఏ విధంగా అభివృద్ధి చేసిందీ వీసీ ప్రసన్నశ్రీ ఈ సందర్భంగా తెలియజేశారు.

# హుకుంపేట పంచాయతీ స్థలం.. కబ్జాకు సర్వం సిద్ధం!

- మొదటి పేజీ తరువాయి వారిలో జ్ఞానోదయం కలగలేదో, అశ్రద్ధో..అంత వరకూ వచ్చాక చూద్దామనే నిర్లక్ష్యమో.

హుకుంపేట జంక్షన్ కల్వర్ట్ దాటి (రైల్వేస్టేషన్ రోడ్డు) కుడి వైపు మొదటి వీధిలో ఒక కమ్యూనిటీ స్థలం ఉంది. పార్కు కోసం కేటాయించారు. ఇప్పుడు భూ బకాసురుల కళ్ళు విలువైన ఆ స్థలంపై పడింది. ఈ విషయం తెలిసి..పంచాయతీ ఈఓ దృష్టికి కొందరు మీడియా ప్రతినిధులు తీసుకు వెళ్ళారు. వెంటనే ఆ స్థలంలో ఒక ఐరాన్ స్తంభాన్ని ఏర్పాటు చేసి..“ఇది పంచాయతీ స్థలం. ఈ స్థలంలో ఇతరులెవరూ ప్రవేశించడానికి అనుమతి లేదు..ఒకవేళ నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని“ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. కొన్నాళ్ళు ఆ బోర్డు తళతళలాడుతూ కనిపించింది. భూబకాసురుల గొంతులో వెలక్కాయపడింది.

పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డు పెట్టాం.. ఇంక ఎవరూ ఆ స్థలంలో అడుగుపెట్టలేరనే ధీమా. కానీ ఇంటి దొంగలే కబ్జాగాళ్ళకు ఉచిత సలహాలిచ్చి.. ఎలా ఆక్రమించవచ్చో చెబుతూ ఉంటారు. అదే మాదిరిగా.. హుకుంపేట పంచాయతీ స్థలం కబ్జాకు కూడా కొందరు భూబకాసురులతో చేతులు కలిపి.. సమయం, అవకాశం వచ్చినప్పుడు ఆ స్థలం కబ్జా చేసేందుకు ఉన్న అవకాశాలు.. వివరించి సహకరిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. పంచాయతీ సిబ్బందిలోని ఒకరిద్దరు కబ్జాగాళ్ళకు అన్ని విధాలా సహకరించడం వల్లే ఆక్రమణలకు మార్గం సుగమమవుతోందని అంటున్నారు. రికార్డులు తారుమారు చేసి, కోర్టులో కూడా చెల్లని విధంగా రికార్డులు సృష్టించి..క్యాష్ చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

హుకుంపేట కల్వర్టు వద్ద గల పంచాయతీ స్థలం రోడ్డు పక్కది కావడంతో అందరి కళ్ళూ ఆ స్థలంపైనే. కబ్జాకు ముందు ఏమి చేయాలో అదంతా చేసేశారు. మొదట పంచాయతీ ఏర్పాటు చేసిన “హెచ్చరిక“ ప్రకటన మెల్లమెల్లగా చించివేశారు. దీంతో బోడిగా..పంచాయతీ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపిస్తున్నట్టు ఇనుప స్తంభం కనిపించేది. ఇదే సమయంలో ఇటుకలు, ఇసుక బస్తాలు..ఇలా గృహ నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ ఒకటొకటిగా అక్కడ కనిపించాయి. చుట్టు ప్రక్కల భవనాలు నిర్మించుకునే వారు బహుశా అక్కడ పెట్టుకుని ఉండొచ్చు. ఏదేమైనా పంచాయతీ అనుమతి లేకుండా అలా భద్రపరుచుకోవడం కూడా తప్పే. ఎవరి అనుమతితో మెటీరియల్ పెట్టుకున్నారనేది పంచాయతీ ఆరా తీయాలి. ఇది పెద్ద సమస్య కాకపోవచ్చు. కానీ ఆక్రమించడానికి ఇదే అవకాశం. ఇప్పుడు హెచ్చరిక బోర్డు నిమిత్తం ఏర్పాటు చేసిన బోర్డు కూడా మెల్లగా ఊడ పీకేశారు. కొద్ది రోజులు పోయాక..చిన్న దుకాణం..ఆ తరువాత బడ్డీ కొట్టు..ఆ తరువాత ఇటుకలతో కట్టడం..పక్కా భవనం.. దశల వారీగా నిర్మాణం అయిన తరువాత..అది మా స్థలం అని పంచాయతీ గగ్గోలు పెట్టినా అరణ్యరోదన తప్పిస్తే ఫలితం ఏమీ ఉండదు. ఇదే మార్గం నుంచి నిత్యం పంచాయతీ ఈఓ, ఎంపీడీఓ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పదేపదే తిరుగుతున్నా..కనీస మాత్రంగా కూడా ఏ ఒక్కరూ దృష్టి సారించకపోవటం శోచనీయం. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు శ్రద్ధ తీసుకుని ఆ స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడుకోకుంటే భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుంది. ఈ విషయంలో అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

# వర్కింగ్ జర్నలిస్టుల హెల్తు స్కీమ్‌కు మరో ఏడాది పొడిగింపు - డీఐ పీఆర్వో కే లక్ష్మీనారాయణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు అమలు చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల హెల్తు స్కీమ్ (జేహెచ్ఎస్) ను మరో ఏడాది కాలానికి (2026-27) పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కే లక్ష్మీ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్ జీఓ ఎంఎస్ నెంబర్ 43 శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2015లో జీఓ ఎంఎస్ నెంబరు 12 ద్వారా ప్రారంభమైన ఈ పథకం ద్వారా అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టులు, అలాగే వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించబడు తోందన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) మాదిరిగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎంపానెల్ చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో క్యాష్‌లెస్ వైద్య సేవలు అందించ బడుతున్నాయన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులు, అత్యవసర శస్త్ర చికిత్సలు సహా ప్రభుత్వం నిర్ణయించిన వందలాది వైద్య చికిత్సలు (థెరపీలు) ఈ పథకం పరిధిలో కవర్ చేయబడుతున్నాయి. ఈ పథకాన్ని ప్రతి సంవత్సరం 2016-17 నుండి 2025-26 వరకు కొనసాగిస్తూ వచ్చిన ప్రభుత్వం, సాధారణ పరిపాలన శాఖ (ఐ అండ్ పీ ఆర్) విజ్ఞప్తి మేరకు మరలా 2026-27 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పొడిగింపు 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31 వరకు అమల్లో ఉంటుంది. ఈ ఉత్తర్వుల అమలు కోసం అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు.

మనసులో మాట



## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్

**- ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప**

సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 10; ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ చేపట్టినట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ అధ్యక్షతన సామర్లకోట పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నిమ్మకాయల జన రాజప్ప ప్రజాదర్బార్ నిర్వహించారు. పింఛన్లు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు కోరుతూ ప్రజలు దరఖాస్తులు అందించారు. ప్రజలు అందించే వినతి పత్రాలను పరిశీలించి, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ముందుగా పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల రీత్యా పని చేసే ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ఇటీవల సామర్లకోటలో విశిష్ట సేవలు అందించిన ముస్లిం మత పెద్దలను ఎమ్మెల్యే చినరాజప్ప ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, ముసిరెడ్డి శ్రీరాములు, తదితర నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాతాశిశు ఆరోగ్యం, మాతా శిశు మరణాలు రేటు తగ్గించడమే లక్ష్యం

**- సిడిపిఓ,ఎం పూర్ణిమ**



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 10..** పోషణ పక్వాడ్ లో భాగంగా స్థానిక శెట్టిబలిజ పేట లోని రామాలయం వద్ద ఐసిడిఎస్, సిడిపిఓ, ఎంపూర్ణిమ గర్భిణీ లు, బాలింతలు, తల్లులు లకు న్యూట్రిషన్ పై అవగాహన కల్పించారు.తల్లి పిల్లలకు సమతుల్య ఆహారం అవసరం, తీసుకునే ఆహారం లో ప్రోటీన్లు , విటమిన్లు ,ఖనిజాలు సమృద్ధి గా ఉండేలా చూసుకోవాలని జంకు ఫుడ్ తగ్గించాలని అన్నారు. గర్భధారణ ముందు, గర్భిణీ అయిన సమయం లో, ప్రసవం తరవాత తల్లి ఆరోగ్యం చాలా ముఖ్యమని పూర్ణిమ అన్నారు. గర్భిణీ కనీసం4సార్లుఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలి అని ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలి అని ఆమె అన్నారు రక్త స్రావం, వాపు, తలనొప్పి ఉంటే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందుబాటులో ఉంటారని కనుక వారికి తెలియజేస్తే వెంటనే ఆసుపత్రి కి తీసుకొని వెళ్తారని సిడిపిఓ పూర్ణిమ తెలియజేశారు.బాలింతలు బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు తాగించాలని, 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, 6 నెలలు తరవాత సప్లిమెంటరీ ఫుడ్ ఇవ్వాలని అన్నం,పప్పు పళ్ళు మెత్తగా చేసి తినిపించాలని, పుట్టిన బిడ్డకు అన్ని టీకాలు సమయానికి వేయించాలని శుభ్రత పాటించాలని అన్నారు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లతో ఆరోగ్యపరీక్షలు చేయిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్ పాలిక వరలక్ష్మి, రామాయలం ప్రెసిడెంట్ పాలిక వీరబాబు, సూపర్ వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్ లు, తల్లులు, తండ్రులు, అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ వరం

**- సౌర విద్యుత్ తో పర్యావరణానికి మేలు - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**కొత్తపేట (మనసులో మాట )ఏప్రిల్ 10** కొత్తపేటలో పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంభోత్సవం, రూ.1.50 కోట్ల తో ఏర్పాటు చేసిన 11 కెవి ట్రాన్స్ఫార్మర్లు 11 కె.వి బ్రేకర్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ పథకం వరం లాంటిదని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. తొలుతగా బిల్లకుర్రు సబ్ స్టేషన్ వద్ద మోడేకుర్రు, గొలకోటివారిపాలెం గ్రామాలకు 24 గంటలు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడానికి రూ.1.50 కోట్లతో ఏర్పాటుచేసిన 11 కెవి లైన్ ట్రాన్స్ఫార్మర్లు, 11 కెవి బ్రేకర్ ను ప్రారంభించారు. అనంతరం కొత్తపేట గోగువారి పేటలో పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ యూనిట్ లను ప్రారంభించిన, అనంతరం మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల్లో భాగంగా పీఎం సూర్య ఘర్ తరపున ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 2కేవీ ఉచిత విద్యుత్ అందించాలనే లక్ష్యంతో, సోలార్ పలకలు ఇంటిపై అమరుస్తున్నారన్నారు. ఉచిత విద్యుత్ పొందడంతో పాటు ఇంకా విద్యుత్ మిగిలితే విద్యుత్ సంస్థలకు విక్రయించి ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందని. పీఎం సూర్య ఘర్ లో భాగంగా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 2కెవి విద్యుత్ సౌకర్యం కల్పనలో భాగంగా రూ.1.50లక్షల ఉచిత సౌర యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 2 కెవి కి సుమారు 240 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఎస్సి, ఎస్టీలు ఈ సౌర యూనిట్ ను ఉచితంగా పొందవచ్చన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు వినియోగించుకుంటున్న వాళ్ళు మొత్తం 12,243 మందిని గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికీ ఉచితంగా సౌర యూనిట్ ఏర్పాటు చేస్తామని అధికారులు కోరారన్నారు. వారిలో 3,278 మంది ముందుకు వచ్చారని. వీరిలో 3,189 మంది ఎస్సీ లబ్ధిదారులు,89 ఎస్టీ లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరందరికీ రూ.1.50 లక్షల ఉచిత సౌర విద్యుత్ యూనిట్ ఇంటి పై ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీరంతా 240 యూనిట్లు ఉచిత విద్యుత్తు సౌకర్యం పొందడమే కాకుండా రూ.200 నెలకు అద్దె కూడా పొందుతారన్నారు. పీఎం సూర్య ఘర్ ప్రాజెక్టులో ఉచితంగా సోలార్ ప్యానల్స్ పెట్టడంతో పాటు సంవత్సరానికి రూ.2400 అద్దె కూడా అందించడం జరుగుతుందన్నారు. ఉచితంగా కరెంటు పొందడంతో పాటు అద్దె కూడా పొందవచ్చన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి ఎక్కువ మంది లబ్ధిదారులు ఆకర్షితులు కాకపోవడం సరి కాదన్నారు. అవగాహన లేక కొందరు ఈ పథకానికి దూరంగా ఉంటున్నారని, ఈ పథకం వల్ల ఎంతో లబ్ది జరుగుతుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ లబ్ధిదారులకు ఇదొక మహత్తరమైన అవకాశం అన్నారు. ఈ పథకం లబ్ధిదారులు ఉచిత సౌర యూనిట్లు, 240 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.200 అద్దె లభించడంతోపాటు పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారమవుతామన్నారు. సోలార్ విద్యుత్తు ని ప్రమోట్ చేసినట్లు కూడా అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పర్యావరణానికి ఎటువంటి నష్టం లేకుండా విద్యుత్తు పొందవచ్చనని,ఓసి, బిసి, ఈబీసీ తదితర ఇతర వర్గాలవారు 3కెవి సోలార్ ప్యానల్ వేసుకోవడం ద్వారా రూ.78,000 సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. రూ.1.20 లక్షల బ్యాంకు రుణ సదుపాయం కూడా ఉంటుందన్నారు. ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి అయితే ఆదాయం కూడా పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులను అభినందించారు.

# పెద్దాపురంలో ఎస్సీ సెల్ఫ్ ఛైర్మన్ పర్యటన



**పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 10;** కాకినాడ జిల్లా పెద్దాపురంలో ఎస్సీ సెల్ ఛైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. పెద్దాపురంలో 13 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ భవన సముదాయ ఆధునీకరణ పనులను ఛైర్మన్ పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులు సిబ్బందిని ఛైర్మన్ విజయ్ కుమార్ ఆదేశించారు. దళితుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. యువత ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి పథకాలపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఛైర్మన్ విజయ్ కుమార్ వివరించారు. కాకినాడ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది ఛైర్మన్ పర్యటనలో పాల్గొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ విజయ్ కుమార్ పర్యటన దళిత సామాజిక వర్గాల్లో ఆశలు రేకెత్తిస్తోంది.

# మాజీ సీఎం జగన్ పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే బడేటి చంటి




**ఏలూరు, ఏప్రిల్ 10(మనసులో మాట)** తన వ్యక్తిగత, రాజకీయ స్వార్థం కోసం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసేందుకు కుట్రలు చేస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికే తన అసమర్థ పాలనతో ప్రజల ఛీత్కారానికి గురైన జగన్ ఇప్పుడు మావిగన్ పేరుతో తన నిజస్వరూపాన్ని బయటపెట్టి ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేట లోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల తన రాక్షస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి రానున్న తరాలకు భవిష్యత్తు లేకుండా చేసే విధంగా విషపు రాజకీయాలు చేయటం సిగ్గుచేటని విమర్శించారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు రాజధాని అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపితే, జగన్మోహన్ రెడ్డి మాత్రం మావిగన్ పేరుతో వికృత రాజకీయాలు చేయడం హేయమైన చర్యని ఎమ్మెల్యే బడేటి చంటి మండిపడ్డారు. మావిగన్ పేరుతో ఆయన చేసిన ప్రకటన పట్ల ప్రజాగ్రహం వెల్లువెత్తడంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పై తన అనుచర గణంతో దాడులు చేయించారని ఆయన ఆరోపించారు. పత్రికా స్వేచ్ఛకు ఎవరూ భంగం కల్గించినా కూటమి ప్రభుత్వం సహించదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని ఆయన హెచ్చరించారు. తన రాజకీయ లబ్ధి కోసం కులాలు, ప్రాంతాల వారీగా గొడవలు సృష్టించి పబ్బం గడుపుకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నించడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చంద్రబాబు ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఆయన స్పష్టం చేశారు.



## ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకే ప్రజాదర్బార్

### - జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 10..** ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు స్వీకరించారు. పలు సమస్యలపై వినతులు అందగా అందులో పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల నుంచి అందిన ప్రతీ వినతి పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా దర్బార్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పాఠం శెట్టి రవి, కర్ణాకుల వీరాంజనేయులు, పాఠం శెట్టి కొండ రాజులు, తోట వెంకటేశులు, కర్ణాకుల సత్తిబాబు, కర్నాకుల సూరిబాబు, పాఠం శెట్టి గణేష్, స్వర్ణాంధ్ర టీం సభ్యులు కుటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### సామర్లకోట నుండి చార్ ధామ్ కు

## సైకిల్ పై సాహస యాత్ర

### సైకిల్ యాత్రను ప్రారంభించిన డిసిసిబి ఛైర్మన్ బాబు



**పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 10..** కాకినాడ జిల్లా సామర్లకోట నుండి ఇద్దరు యువకులు సైకిల్ పై హిమాలయ క్షేత్రాలకు చెందిన చార్ ధాం కు చేపట్టిన సాహస యాత్రను కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు గురువారం ప్రారంభించారు. చిన్నారుల ఆరోగ్య భద్రతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలను ప్రకటించాలని కోరుతూ యాత్రను చేపట్టినట్లు బత్తుల శ్రీనివాస్ అనే యువకుడు తెలిపారు. గతంలో సామర్లకోట నుండి తిరుపతి వరకు ఒక చిన్నారి ఆరోగ్య ఫండింగ్ కోసం శ్రీనివాస్ సైకిల్ యాత్ర చేశారు. ప్రస్తుతం నేపాల్ వరకు యాత్రను చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సామర్లకోటకు చెందిన బత్తుల శ్రీనివాసు, కే.సాయిరాం నాయుడు అనే ఇద్దరు యువకులు సాహస యాత్ర చేపట్టడం అభినందినీయమని డిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అభినందించారు. సామర్లకోట ప్రసాద్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద సైకిల్ యాత్ర బాబు ప్రారంభించారు.జనసేన నేతలు సాయిబాబు, సరోజ్ వాసు, యూత్ సభ్యులు పాల్గొన్నారు

# రవ్వ ప్లాంట్ వద్ద ఆగ్రహ జ్వాలలు

### - నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నా స్పందన కరవు - వేదాంత జిఎం మను ఖన్నా దిష్టిబొమ్మ దగ్ధం



**అమలాపురం మనసులోమాట ఏప్రిల్ 10..** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమలో జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామంలో ఉన్న వేదాంతం ఆయిల్ కంపెనీ (రవ్వ ప్లాంట్ ) గ్రామ నిరుద్యోగులకు హామీ ఇచ్చిన100 ఉద్యోగాలు తక్షణం ఇవ్వాలని గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని అమలాపురం ఎర్ర వంతెన వద్దనుండి యానం వరకు రెండు లైన్ల రోడ్డు నిర్మించాలని గత నాలుగు రోజులుగా రవ్వ ప్లాంట్ దిగ్బంధం చేసి ఆందోళన నిర్వహిస్తున్నా ఇప్పటివరకు వేదాంత యాజమాన్యం స్పందించకపోవడంతో శుక్రవారం ఎస్ యానం రవ్వ ప్లాంట్ వద్ద గ్రామ ప్రజలు నిరుద్యోగులు అగ్రహా జ్వాలలు వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న వేదాంత కంపెనీ జిఎం మను ఖన్నా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మును ఖన్నా డౌన్ డౌన్ వేదాంత యాజమాన్య నిరంకుశ వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్ యానం నుండి వేదాంత కంపెనీ గో బ్యాక్ అంటూ డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా రవ్వ ప్లాంట్ ముట్టడించి కార్యకలాపాలు నిలిపివేశారు కార్మికులను కూడా వెళ్ళనీయకుండా అడ్డుకొని నిరసన ప్రదర్శన నిర్వహించి నిరవధిక ధర్నా చేపట్టారు రాత్రి వేళ కూడా ఆందోళనకారులు రవ్వ ప్లాంట్ వద్ద నిద్రాహారాలు అయినప్పటికీ వేదాంత యజమాన్యం స్పందించకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్నాకి నాయకత్వం వహించిన నాయకులు మాట్లాడుతూ వేదంతో ఆయిల్ కంపెనీ గత 15 సంవత్సరాలుగా గ్రామస్తులకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుండి వందలాది మంది కార్మికులను దిగుమతి చేసుకుంటున్నారని 35 సంవత్సరాలుగా లక్షల కోట్ల రూపాయల సంపద తరలించకపోయారని ఇప్పటికీ దోచుకుంటున్నారని ఆరోపించారు. గ్రామాన్ని స్మశానములా మార్చి గ్రామ ప్రజల ఉపాధిని కొల్లగొట్టారని అన్ని రకాలుగా కాలుష్య భరితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రవ్వ ప్లాంట్లో గ్రామస్తులకు కేవలం 200 రూపాయలు ఇస్తూ గడ్డి కోయడం బాత్రూం లు కడగడం రోడ్లు ఊడవడం లాంటి ఉద్యోగాలు మాత్రమే కల్పించారని ప్లాంట్ లో 700 మంది పైగా కార్మికుల పనిచేస్తున్నారని మెజారిటీ శాతం ఇతర రాష్ట్రాల నుండి తీసుకొచ్చిన కార్మికులే ఉన్నారని ఆరోపించారు. 15 సంవత్సరాలుగా గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరుతూ అనేక సందర్భాలలో ఆందోళన నిర్వహించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆర్డీవో సమక్షంలో గ్రామస్తులతో చర్చలు జరిపి అనేక హామీలు ఇచ్చారని వాటిని అమలు చేయకుండా గ్రామ ప్రజల పట్ల నిరుద్యోగుల పట్ల వేదాంత యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రవ్వ ప్లాంట్ వలన గ్రామంలో అన్ని రకాలుగా కాలుష్యం పెరిగి పంట భూములు నాశనం చేశారని గ్రామస్తులకు ఉపాధి లేకుండా కొల్లగొట్టారని ఇక్కడి నుండి వేలకోట్ల రూపాయల సంపద దోచుకుంటూ ఈ ప్రాంతాన్ని ప్రాంత ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేదాంత ఆయిల్ కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యం వలన అనేకమంది గ్రామ ప్రజలు భయంకరమైన వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. గత సంవత్సరం ఫిబ్రవరిలో స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అమలాపురం ఆర్డిఓ సమక్షంలో వేదాంత ముఖ్యమైన అధికారులు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని 2026 ఏప్రిల్ నెల వచ్చిన ఆ హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని దీనికి కారణం ప్లాంట్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన ఉన్నత స్థాయి అధికారులు మను ఖన్నా లాంటివాళ్ళు ఈ ప్రాంతం పట్ల తెలుగువారి పట్ల వివక్ష చూపుతూ నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వేదాంత అధికారులు ఎస్ యానం గ్రామస్తులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వంద ఉద్యోగాలు వెంటనే కల్పించాలని ఎర్ర వంతెన నుండి ఎస్ యానం వరకు మెయిన్ రోడ్డు ను ఆధునికరించాలని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రీన్ ప్లాంట్ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తూ హామీలు అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి వేదాంత యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు రవ్వ ప్లాంట్ కార్యకలాపాలు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దంగేటి చిట్టిబాబు లంకె భీమరాజు అయితా బత్తుల రాజశేఖర్ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ యానం గ్రామస్తులు రేవు తిరుపతిరావు చిలుకూరి రాంబాబు రాపాక నాగేశ్వరరావు పులిశెట్టి దొరబాబు పలచోళ్ళ పద్మనాభం జోగి రాజు పినిశెట్టి నరసింహారావు పెట్ల అప్పారావు ఉంద్రు సామేలు రేవు రాజేష్ ఉడుము కిషోర్ మన్నె వాసు పలుప్రోలు సుబ్బరాజు పలచోళ్ళ వెంకటేశ్వరరావు బడుగు వినయ్ రేపు మనోహర్ బూల ప్రసాద్ నాతి వెంకటేశ్వరరావు డాక్టర్ బాబ్జి కొల్లు ఏడుకొండలు అయితా బత్తుల అజయ్ రేవు స్వామి లంకె రాంబాబు ముత్తా బత్తుల శ్రీను కోటిపల్లి రాజు మేకల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలి

### - కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** జనగణన ప్రక్రియను ప్రణాళికబద్ధంగా, పకడ్బందీగా.. ఖచ్చితమైన సమాచారంతో నిర్వహించాలని కమిషనర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ రాహుల్ మీనా సూచించారు. శు క్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మొదటి విడత ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో జనాభా, ఇళ్ల లెక్కింపులో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లదే కీలకపాత్ర అన్నారు. మే 1 నుంచి 30 వరకు ఇళ్ల జాబితా, గణన చేపట్టవలసి ఉంటుందని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి నిర్మాణం ఏ తరహాలో ఉంది.? సదుపాయాల స్థితిగతులు., కుటుంబాల వివరాలు పక్కాగా సేకరించాలన్నారు. ఇలా 32 ప్రశ్నలకు సమాచారాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయవలసి ఉంటుందన్నారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజల వివరాలు గోప్యంగా, సురక్షితంగా ఉంచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్యుమరేటర్లు తమ స్మార్ట్ ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్ ల ద్వారా కుటుంబాల వివరాలు నమోదు చేయవలసి ఉంటుందని కమిషనర్ తెలిపారు. డేటా సేకరణలో సాంకేతికతను సమర్థంగా వినియోగించాలని, ల్యాండ్ మార్కుల గుర్తింపు, ఖచ్చితమైన సమాచారం నమోదు, డేటా భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదే విధంగా, ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునేలా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సదుపాయాన్ని కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. వెబ్ సైట్ ద్వారా ఈ సదుపాయం ఈ నెల 16 నుండి 30 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ప్రజలు స్వయంగా వివరాలు సమర్పించిన తర్వాత సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు ధృవీకరిస్తారని తెలిపారు. కనుక జనగణన ప్రాధాన్యాన్ని నగర ప్రజలకు వివరిస్తూ.. నిర్దేశించిన గడువులోగా క్షేత్ర స్థాయిలో డేటా సేకరణ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భారత ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న 2027 జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నగర ప్రజలందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. అనంతరం డేటా సేకరణ విధానం, మొబైల్ యాప్ వినియోగం, ఫీల్డ్ లో ఎదురయ్యే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై వివరణాత్మకంగా మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్, సిటీ సెన్సస్ ఆఫీసర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ సిటీ ప్లానర్ (మాస్టర్ ట్రైనర్) నాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మాస్టర్ ట్రైనర్) రామకిషోర్, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా నన్నయ స్నాతకోత్సవం

## - 45 మందికి బంగారు పతకాలు, పీహెచ్‌డీ పట్టాలు అందజేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ 16వ, 17వ స్నాతకోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు గౌరవప్రదమైన పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ స్నాతకోత్సవ ప్రదానోత్సవం కార్యక్రమం ఆకర్షణగా నిలిచింది. స్నాతకోత్సవంలో ఛాన్సలర్, గవర్నర్ అబ్దుల్ నజీర్, తదితరులు.. మొత్తం 45 బంగారు పతకాలు, పీహెచ్డీ పట్టాలను ప్రతిభ కలిగిన విద్యార్థులకు అందజేశారు. ఈ పురస్కారాలు వారి విద్యా ప్రతిభ, పరిశోధనా కృషికి గుర్తింపుగా ప్రదానం చేయబడ్డాయి. అలాగే 2022-2023, 2023-2024 విద్యా సంవత్సరాల్లో తమ కోర్సులను పూర్తి చేసిన మొత్తం 722 మంది విద్యార్థులు అధికారికంగా తమ తమ పట్టాలకు అర్హత పొందారు. ఇది వారి విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. యూనివర్సిటీ రిజిస్ట్రార్ బంగారు పతక గ్రహీతల పేర్లను చదివి వినిపించగా, ప్రతి విద్యార్థి వేదికపైకి వచ్చి ఛాన్సలర్ చేతుల మీదుగా పతకాలను స్వీకరించారు.




**బంగారు పతక గ్రహీతలు..**

పలచోళ్ల లక్ష్మీ రంగయ్య నాయుడు గోల్డ్ మెడల్ (ఎంఏ ఇంగ్లీషు టాపర్), దస్యాం ఐశ్వర్య (2023), వడ్లపాటి టెఫిలిన్ (2024).

జక్కంపూడి రామ మోహన్ రావు ఫౌండేషన్ ఎండోమెంట్ గోల్డ్ మెడల్ (ఎంఏ సోషల్ వర్క్ టాపర్): కురుమళ్ల నాగ వెంకట ధనలక్ష్మి (2023), యనపు నాగమణి (2024)

ప్రొఫెసర్ కొండ్రు సుబ్బారావు గోల్డ్ మెడల్ (బీఈడీ టాపర్):

మామిడి అలేఖ్య (2023), పులుగు చార్విక (2024)

ప్రొఫెసర్ పెనుమత్స సురేష్ వర్మ గోల్డ్ మెడల్ (బీ టెక్ సీఎస్ఈ టాపర్):

ర్యాలి ఆదిత్య వర్ధన్ (2023), బూర సాయి శ్రావంతి (2024)

శ్రీమతి అన్నం వెంకట లక్ష్మి గాంధీ గోల్డ్ మెడల్ (లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్):

కొవ్వాడ కీర్తి రిస్పా (2023), మనకపల్లి సుప్రజ (2024)

ప్రొఫెసర్ పానింగిపల్లి వెంకట సుబ్బారావు మెమోరియల్ గోల్డ్ మెడల్ (మాథమెటిక్స్ అండ్ అప్లైడ్ మాథమెటిక్స్):

సాధు వరుణ్, ముప్పన లావణ్య (2023)

డాక్టర్ వినయ్ సుంకర మెమోరియల్ గోల్డ్ మెడల్ (జియాలజీ టాపర్):

కుడిపూడి శ్రీ సంధ్య (2023), యర్లగడ్డ నాగ సాయి (2024)

ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తొలుత ఆదికవి నన్నయ యూనివర్సిటీ 16వ, 17వ స్నాతకోత్సవ వేడుకలకు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.



గైట్ ఇంజినీరింగ్ కాలేజ్ హెలిప్యాడ్ వద్ద

# గవర్నర్‌కు ఘన స్వాగతం

## - స్నాతకోత్సవం అనంతరం ఘనంగా వీడ్కోలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** నన్నయ్య విశ్వ విద్యాలయం 16వ, 17వ స్నాతకోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం హాజరయ్యారు. ఉదయం సుమారు 11 గంటల సమయంలో రాజానగరం సమీపంలోని గైట్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న గవర్నర్‌కు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో స్వాగత ఏర్పాట్లు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ కుమార్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జీజీయూ చాన్సలర్ కేవీవీ సత్యనారాయణ రాజు, నన్నయ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేవీ స్వామి తదితరులు గవర్నర్‌కు స్వాగతం పలికారు. అనంతరం హెలిప్యాడ్ నుంచి నన్నయ్య విశ్వ విద్యాలయానికి గవర్నర్ బయలుదేరారు. స్నాతకోత్సవ వేదిక వద్ద వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ ప్రసన్న శ్రీ, ముఖ్య అతిథి ప్రొఫెసర్ మహేంద్ర పీ లామా, ఏపీఎస్‌సీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేవీ స్వామి, యూనివర్సిటీ అధ్యాపకులు తదితరులు గవర్నర్‌ను ఆహ్వానించారు. స్నాతకోత్సవ వేడుకలు ముగిసిన అనంతరం గవర్నర్ తిరిగి గైట్ ఇంజినీరింగ్ కాలేజ్‌కు చేరుకుని స్వల్ప విరామం తీసుకున్న తర్వాత విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, జేసీ వై మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్ మీనా, జీజీయూ చాన్సలర్ కేవీవీ సత్యనారాయణ రాజు తదితరులు గవర్నర్‌కు ఘన వీడ్కోలు పలికారు.










# అంబేద్కర్ 135వ జయంతిని జయప్రదం చేయండి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని జయప్రదం చేయాలని పలువురు దళిత నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 14న గోకవరం బస్టాండు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరగనున్న జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం ఆనం కళా కేంద్రం సమీపంలోని అంబేద్కర్ మెమోరియల్ హాల్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కోరుకొండ చిరంజీవి, కాశి నవీన్ కుమార్, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, జీవీ సుందర్ తదితరులు పాల్గొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నిత్య స్మరణీయులని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువత అంబేద్కర్ చేసిన సేవలను తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని, భారత రాజ్యాంగం అందించిన హక్కులను, బాధ్యతలను తెలుసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ నెల 14న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించే జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని మహనీయునికి ఘన నివాళులర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దళిత నాయకులు జంగమ సుబ్బారావు, సోమాబత్తుల విజయ్, యర్రా రామకృష్ణ, చాపల చినరాజు, దారా యేసురత్నం, యూ కొండబాబు, కె దానబాబు, మోత్రపు రాజుబాబు, పురం మురళి, ఇసుకపట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# హోం కంపోస్టింగ్ పై విస్తృత అవగాహన కల్పించాలి

## - అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ - 269 మంది ఆర్పీలకు హోం కంపోస్టింగ్ కిట్ల పంపిణీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** హోం కంపోస్టింగ్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెప్మా రిసోర్స్ పర్సన్లకు హోం కంపోస్టింగ్ పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేయడం, తడి చెత్తతో హోం కంపోస్టింగ్ ద్వారా సహజ ఎరువు తయారు చేసే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. హోమ్ కంపోస్టింగ్ ప్రయోజనాల గురించి వివరించారు. తడి చెత్తను ఇంటి వద్దే ఎరువుగా మార్చడం ద్వారా జీవనోపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణం ఉంటుందని తెలిపారు. నగరంలో చెత్త పరిమాణం గణనీయంగా తగ్గి.. పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. ఇంటి వద్ద తయారయ్యే కంపోస్ట్ ను తోటలు, మొక్కలకు సహజ ఎరువుగా ఉపయోగించవచ్చన్నారు. మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కనకరాజు మాట్లాడుతూ హోం కంపోస్టింగ్ పద్ధతులను ప్రోత్సహించేలా రిసోర్స్ పర్సన్లు స్వయం సహాయక సంఘాల సభ్యులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం 269 మంది రిసోర్స్ పర్సన్లకు ఒక్కొక్కరికి రూ. 3 వేల విలువ చేసే హోం కంపోస్టింగ్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎంఎం రామలక్ష్మి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.





## సీఎంహెచ్ స్కూల్ కు పూర్వ విద్యార్థుల వితరణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** స్థానిక వంకాయల వారి వీధిలో గల సిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేశారని హెచ్ఎం పీ దుర్గాప్రసాద్ తెలిపారు. 2009-2010 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు వినయ్, ప్రసన్న, అయ్యప్ప, ఫణీంద్ర గుప్తా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- బూరుగుపల్లి శేషారావు**





నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 10. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం వేలివెన్ను గ్రామం లో క్యాంపు కార్యాలయం నందు"ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు నిర్వహించారు. వివిధ సమస్యలతో నియోజకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన ప్రజలు,నాయకులను ఆప్యాయంగా పలకరించారు. అలాగే ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించారు.వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చి ప్రజలకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ అధ్యక్షతన ఎంపీ పుట్టినరోజు వేడుకలు



**ఏలూరు ఏప్రిల్ 10(మనసులో మాట)..** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చైర్పర్సన్ అధ్యక్షతన ఏలూరు ఎంపీ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ కి వీడియో కాల్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకు కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో మహేష్ చేసిన కార్యక్రమాలను స్మరించారు. మాజీ కార్పొరేటర్ మాగంటి హేమ సుందర్, లింగపాలెం మండల టిడిపి అధ్యక్షులు చలపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రజా దర్బార్

**- ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే - ప్రజా సమస్యలు పరిష్కరించడం నా బాధ్యత - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** రాజమహేంద్రవరం నగరంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రజా దర్బార్ నిర్వహించారు. ఇకపై ప్రతి శుక్రవారం ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కరించాలని ఎమ్మెల్యే వాసు నిర్ణయచుకున్నారు. శుక్రవారం తొలి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ప్రజల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతని అన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యాక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవటం, వాటికి తక్షణ పరిష్కారం చూపడం ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యతన్నారు. ప్రతి ఒక్కరి సమస్యను సమానంగా పరిగణించి, వేగంగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా తమ సమస్యలు తెలియజేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వెలుగు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించాను. అందిన ప్రతి అర్జీపై సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం చూపిస్తామన్నారు. ప్రజల విశ్వాసమే తమ బలమని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునే దిశగా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, నాయకులు వర్రే శ్రీనివాసరావు, ఉప్పులూరి జానకి రామయ్య, మొకమాటి సత్యనారాయణ, కొల్లి బుజ్జి, తంగెళ్ళ బాబీ తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షణ పేటలో చలివేంద్రం ప్రారంభం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహ్మద్ అబ్దుల్లా పిలుపునిచ్చారు. స్థానిక గోరక్షణ పేటలో అబ్దుల్ సలాం హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మహ్మద్ అబ్దుల్లా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండు వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న ఈ సమయంలో, బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ ఎండ వేడిని భరించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, పేద ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని, అలాంటి సమయంలో వారి దాహార్తిని తీర్చడం మన అందరి బాధ్యతన్నారు. అందుకే ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది కేవలం నీళ్లు ఇచ్చే స్థలం మాత్రమే కాదుడ ఇది మన మనసులో ఉన్న మానవత్వానికి ప్రతీక అని అన్నారు. ఈ చలివేంద్రం ద్వారా ఎవరైనా ఇక్కడికి వచ్చి చల్లని నీరు తాగి తృప్తి చెందాలని, కొంత ఉపశమనం పొందాలని మన ఉద్దేశ్యమన్నారు. వేసవి ఎండలు పూర్తిగా ముగిసే వరకు ఈ చలివేంద్రం నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా చేపట్టాలని మనమందరం సంకల్పిద్దామని పిలుపు నిచ్చారు. "మనం చేసే చిన్న సహాయం ఒకరి జీవితంలో పెద్ద మార్పు తీసుకు రాగలదు" అన్న విషయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు సోహెల్, ఫజల్, కరీం, సన వుల్లా, ఇర్ఫాన్, సాద్, సూఫీ, షేక్ బషీర్, అస్లాం, అజీజ్, మిత్రులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, ఈతలపాటి రవి, పుష్కర్, రాజేష్, రాము, రవి తరుణ్ పాల్గొన్నారు.

# జనగణన బాధ్యత... ప్రతి అంశం పరిగణనలోకి...

**- ఎంపిడిఓ కార్యాలయం లో గణన సిబ్బంది కి శిక్షణ....**



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 10..** జన గణన బాధ్యత గా తీసుకోవాలని మండపేట తహసీల్దార్ తేజేశ్వరరావు పేర్కొన్నారు.మండపేట మండలం కు సంబంధించి జనాభా లెక్కల సేకరణ సిబ్బంది కి శుక్రవారం శిక్షణ తరగతులు ఎంపిడిఓ కార్యాలయం లో నిర్వహించారు.జనాభా లెక్కలు కి సంబంధించిన ఎన్యూమరేటర్లు సూపర్ వైజర్లు శిక్షణా తరగతులను సద్వినియోగ పరుచుకోవాలనీ తహసీల్దార్ కోరారు. సెన్సస్-2027 లో భాగంగా ఫేజ్-1 లో హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ గణన చేసేందుకు మండపేట రూరల్ ఛార్జి సెన్సస్ ఆఫీసర్ తహశీల్దార్, మండపేట పి.తేజేశ్వరరావు ఆధ్వర్యంలో మొదటి బ్యాచ్ కు శిక్షణా తరగతులను నిర్వహించారు.మండపేట మండలం రూరల్ కి సంబంధించి రిజర్వుడు తో సహా ఎన్యూమరేటర్ లు 142 మంది సూపర్ వైజర్ లు 24 మంది మొత్తం 166 మందికి 4 బ్యాచ్ లు ఉన్నాయి. మొదటి బ్యాచ్ కు శుక్రవారం నుండి ఈ నెల 11 వరకు, 2వ బ్యాచ్ కు 15 నుండి 17 , 3వ బ్యాచ్ 18 నుండి 21 వరకూ, 4వ బ్యాచ్ 23 నుండి 25 వరకు శిక్షణ ఇస్తారు. ప్రతీ బ్యాచ్ కి 3 రోజులు చొప్పున మొత్తం 12 రోజులు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. మే-1 నుండి మే-30 వరకూ ఇంటింటికీనిర్వహించే జన గణనలో పూర్తి బాధ్యతగా పనిచేయాలన్నారు. ఇంటి యజమాని తెలియజేసిన అన్ని వివరాలు నమోదు చేయాలన్నారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండగా ప్రశాంత వాతావరణంలో గణనను సకాలంలో పూర్తి చేయాలని పి.తేజేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజలు జన గణనను ఏప్రియల్ 16 నుండి ఏప్రియల్ 30 వ తేదీ వరకూ వారి మొబైల్ లో వారే నమోదు చేసుకోవచ్చని చెప్పారు. స్వయంగా ఎవరికి వారు వారి ఇంటి నుండే స్వీయ గణనను నమోదు చేసుకొనే అవకాశం ఉందన్నారు. దిన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్ లు సూపర్ వైజర్ లకు ఫీల్డ్ ట్రైనర్స్ మండపేట ఎస్.ఎస్.వి.వి. మునిసిపల్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఎం. శ్రీనివాసరావు, కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్

జి.రూప రాజు వ్యవహరించారు.అడిషనల్ సెన్సస్ ఆఫీసర్ గా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, ఎం. సత్యనారాయణ మూర్తి, అసిస్టెంట్ సెన్సస్ ఆఫీసర్ తహశీల్దార్ కార్యాలయ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి.ఏ. మెహర్ బాబా, అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ టెక్నికల్ అసిస్టెంట్ తహశీల్దార్ కార్యాలయ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఎం.హరి చందన తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన పద్మశ్రీ

**ఏలూరు ఏప్రిల్ 10 (మనసులో మాట)..** వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా బాటసారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వారికి తాగునీరు మరియు చల్లదనం అందించేందుకు జిల్లా పరిషత్ కార్యాలయం మెయిన్ గేటు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ, ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. బాటసారులకు తాగునీరు, శీతల పానీయాలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సెలవు దినాల్లో ఆస్తిపన్ను చెల్లింపులకు కౌంటర్ ఏర్పాటు

### - కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, నీటి ఛార్జీలు చెల్లింపుదారుల సౌకర్యార్థం సెలవు దినాలైన ఈ నెల 11, 12 శని, ఆదివారాల్లో నగర పాలక సంస్థ ట్రెజరీలో పన్ను చెల్లింపులకు అవకాశం కల్పిస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే ఆన్ లైన్ ద్వారా, చెక్కుల ద్వారా, CDMA.AP.GOV.IN పోర్టల్ ద్వారా కూడా పన్ను చెల్లించవచ్చన్నారు. కావున చెల్లింపు దారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### యనమల ఆరోగ్యం కోసం చిరంజీవి రాజు నాయకత్వంలో

## ప్రత్యేక పూజలు



**కోటనందూరు (మనసులో మాట )ఏప్రిల్ 10..** కోటనందూరులో మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆరోగ్యం సక్రమంగా ఉండాలని మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు తన బృందంతో శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు.షిరిడి సాయిబాబా, ఆంజనేయ స్వామికి పూజలు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ దురంధరుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అయిన యనమల రామకృష్ణుడు ఇటీవల హైదరాబాదులో అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా డాక్టర్లు యాంజియోగ్రామ్ టెస్ట్ చేసి స్టంట్ వేశారు. డాక్టర్లు సూచన మేరకు రామకృష్ణుడు ఆరోగ్యంగా ఉన్నప్పటికీ పూర్తి ఆరోగ్యంతో నియోజకవర్గంలోకి వచ్చి అన్ని కార్యక్రమాలలో యధావిధిగా పాలు పంచుకోవాలని కోరుతూ ఈరోజు ఆంజనేయ స్వామికి శ్రీకృష్ణుడికి, షిరిడి సాయిబాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంకారెడ్డి వెంకట సత్యనారాయణ (రమణ) కోటనందూరు మండల టిడిపి యూత్ ప్రెసిడెంట్ కొరుప్రోలు రఘునాథ్,మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ పంపనబోయిన శివన్నారాయణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, హై స్కూల్ చైర్మన్ చందక శ్రీను,గొంప నాయుడు, మేడికొండ నూకరాజు, చింతకాయల రవి, నందికి నానిబాబు, మామిడి అప్పారావు, బడుగు రాజేష్ కుమార్, ముక్కుడుపల్లి లోవరాజు,మరియు జనసేన నాయకుడు అల్లు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

### సహజ- సేంద్రియ ఉత్పత్తులు అమ్మకాలను పెంచి,

# మన ఆరోగ్యాలను కాపాడుకుందాము

**- సేంద్రియ విధానంలో సాగుచేసిన ఉత్పత్తులకు బ్రాండింగు ఇమేజీ మరింత పెంచి రైతులకు బాసటగా నిలవాలి**

**- ప్యాకింగు, లేబులింగు, బ్రాండింగు, సర్టిఫికేషన్ పై పూర్తి అవగాహన ఉంటే రైతులకు పుష్కలంగా లాభాలు**

**- రైతులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**






**ఏలూరు, ఏప్రియల్ 10(మనసులో మాట)..** ఏలూరు జిల్లా సహజ మరియు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు ప్యాకింగు, బ్రాడింగు, లేబులింగు మరియు సర్టిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ నూటికినూరుశాతం అవగాహన కల్పించి, జిల్లా రైతు సంపదను మార్కెటింగు పెంచేలా సమష్టిగా కృషి చెద్దామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పిలుపు నిచ్చారు. స్థానిక జిల్లా కలెక్టరేటు లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం ఏలూరు జిల్లాలో సహజ మరియు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు ప్యాకింగు, బ్రాడింగు, లేబులింగు మరియు సర్టిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం చేశారు. సహజ మరియు సేంద్రియ వ్యవసాయ కొన్ని ఉత్పత్తులను నిశితంగా పరిశీలించి, రుచులను చూసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కొన్ని వస్తువులను కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధర లభించేందుకు ఫుడ్ ప్రాసెసింగు యూనిట్ల ద్వారా సాధ్యమని అన్నారు. సేంద్రియ విధానంలో సాగు చేసిన ఉత్పత్తులకు బ్రాండింగు ఇమేజీ మరింత పెంచి రైతులకు బాసటగా నిలిచి, మన ఆరోగ్యాలను కాపాడుకుందామని అన్నారు. ఈ నెల 18వ తేదీ గాని 19వ తేదీగాని ఒక తేదీని ఖరారు చేసి ఏలూరులో రైతు సంపద ఉత్పత్తులు 200 మంది రైతులతో 250 వివిధ రకాలు వస్తువులు ప్రదర్శనతో ఒక మేళా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఏలూరు డిసిఎంఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఏలూరు రైతుసంపద అమ్మకాలకు ఒక షాపు కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్యాకింగు, లేబులింగు, బ్రాండింగు, సర్టిఫికేషన్ పై పూర్తి అవగాహన ఉంటే రైతులకు అమ్మకాలు పెరిగి పుష్కలంగా అధిక లాభాలు వస్తాయని అన్నారు. కథలు చెప్పేకన్నా మంచి ఉత్పత్తులు విజయగాధగా వీడియో తీసి పంపాలని, అందరికీ తెలిసేలా పబ్లిష్ చేసి అమ్మకాలను పెంచుతామని, రైతులు వ్యాపార అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలలో మంచి అవగాహన ఉందని, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకన్నా ఎక్కువ ధర లభిస్తున్నదన్నారు. ఏలూరు జిల్లా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలకు ఆన్లైన్ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ఏలూరు జిల్లా ప్రజలు ఆన్లైన్ పోర్టలను పరిశీలించి కావలసిన వస్తువులను కొనుగోలు చేసుకోవాలని, నేను కూడా కావలసిన వస్తువులు కొనుగోలు చేసుకుంటున్నానని అన్నారు. జిల్లాలోని రైతులు సేంద్రియ ఉత్పత్తులైన వంటనూనె, కొబ్బరి నూనె, వంట దినుసులు, హోమ్ మేడ్ చాకొలేట్, బెల్లం ఉత్పత్తులు, ఆహార పొడులు, తదితర ఉత్పత్తులకు ఫుడ్ సేఫ్టీ అధారిటీ ద్వారా అనుమతి తీసుకునే విధానంపై రైతులకు అవగాహన కలిగించి, అనుమతులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం నుండి వెళ్ళే రైతులు తమ ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కెటింగు సౌకర్యాలుపై స్పష్టమైన శిక్షణ పొంది పూర్తి అవగాహనతో వెళ్ళేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా వినియోగదారులకు నేరుగా రైతులు తమ ఉత్పత్తులు వినియోగించుకునేలా ఆన్లైన్ మార్కెటింగు ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్, తదితర సమావేశాలకు సహజ మరియు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ద్వారా తయారైన స్నాక్స్ ను కొనుగోలు చేసి ప్రోత్సహిస్తామని అన్నారు. ఏలూరు రైతు సంపద ఉత్పత్తులను దూర ప్రాంతాలకు పంపుటకు కార్గో బస్సులు, పార్సిల్ సర్వీసులు సులభతరం చెయ్యాలని ఆర్టీసీ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు.

# కాకినాడ జిల్లాపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి...

**రెండు నెలలకి ఒకసారి కాకినాడ పిఠాపురం లలో పర్యటన - ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరానికి కృషి**

**కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో సమీక్ష - ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** కాకినాడ జిల్లా అభివృద్ధి మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై దిశానిర్దేశం నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేంద్ర ప్రసాద్ తోనూ జిల్లా ఎస్ పి జి. బిందు మాధవ్ తోనూ మంగళగిరి లోని జనసేన పార్టీ లో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొనేదల పవన్ కళ్యాణ్ క్యాంపు కార్యాలయం లో కాకినాడ జిల్లా పై సమీక్షించారు. ఈ సందర్బంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా పరిధిలో ఏ ఒక్క రోడ్డుపై కూడా గుంతలు కనబడరాదన్నారు. వర్షాకాలానికి ముందే కాకినాడ జిల్లా పరిధిలో గ్రేట్ గ్రీన్ వాల్ పూర్తి చేయాలన్నారు. ఇక మీదట కాకినాడ జిల్లా పరిధిలో రెండు నెలలకి ఒకసారి ప్రత్యేకంగా తాను పర్యటిస్తానని, కాకినాడ, పిఠాపురం నియోజకవర్గాల్లో ప్రజలతో మమేకమవుతూ నేరుగా వారి సమస్యలు తెలుసుకుంటానని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వారికి స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. గురువారం మధ్యాహ్నం మంగళగిరి లోని క్యాంపు కార్యాలయం లో కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్రప్రసాద్ ఎస్పీ బిందు మాధవ్ తో సమావేశం అయ్యారు. కాకినాడ జిల్లా తో పాటు పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచండన్నారు. ఇంకా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా తోపాటు పిఠాపురం నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. డొంక రోడ్ల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ తాగునీరు అందాలన్నారు. తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని సూచించారు.జిల్లా పరిధిలో ఉన్న రోడ్లన్నీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించమని ఆదేశించారు . రోడ్లు పూర్తిగా ధ్వంసం అయిన చోట కొత్త రోడ్లు నిర్మాణం చేపట్టాలన్నారు.చిన్న చిన్న గుంతలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల లో అందుతున్న సేవలపై పర్యవేక్షణ పెంచాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతుల కల్పనపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలన్నారు.పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు . గ్రామ స్థాయిలో పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు . పాఠశాలలు, హాస్టళ్లను సందర్శిస్తూ విద్యార్థులకు అవసరం అయిన సౌకర్యల కల్పన పై ప్రత్యేక ఆలోచన చేయాలన్నారు . యువతకు క్రీడలు, కళలపై తదితర అంశాల్లో శిక్షణ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వృద్ధి చేసి వారిలో ఉన్న శక్తిని ద్విగుణీకృతం చేయాలని చెప్పారు. గ్రంథాలయాలను బలోపేతం చేయాలని యువత లోని నైపుణ్యాన్ని, కొత్త ఆవిష్కరణలను వెలికితీసి ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాల ని కలెక్టర్ కు సూచించారు. రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని పవన్ కళ్యాణ్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. వర్షాకాలం లోపు కాకినాడ జిల్లా పరిధిలో తీర ప్రాంతం వెంబడి గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుని పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అటవీ అధికారులను ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీకి పలు సూచనలు చేశారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, రేషన్ మాఫియాని జిల్లా లో పూర్తి గా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.




# ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి

**- ఎమ్మెల్యే రోషన్**

**ఏలూరు జిల్లా, చింతలపూడి, ఏప్రిల్ 10 (మనసులో మాట)..** ప్రభుత్వ వైద్య సేవల విషయంలో ప్రజల్లో విశ్వసనీయత పెరగాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా చింతలపూడి క్యాంపు కార్యాలయంలో ఏరియా ఆసుపత్రుల సూపర్ డెంట్, వైద్యులతో శుక్రవారం సమీక్షించారు. ప్రభుత్వ వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకు అనుగుణంగా వైద్యులు కూడా ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించే ల్యాబ్ పరీక్షల గురించి విస్తృతంగా ప్రజల్లోనికి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ప్రజారోగ్యముపై వైద్యులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు.

## మండపేట నియోజక వర్గంలో

# పీఎంఏవై హౌసింగ్ పనులపై సమీక్ష

**-జిల్లా కలెక్టర్ కార్యాలయంలో..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు కార్యాలయంలోని పీడీ హౌసింగ్ కార్యాలయంలో శుక్రవారం మండపేట నియోజక వర్గానికి కొత్తగా చేర్చబడిన హౌసింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీడీ హౌసింగ్ నాతి బుజ్జి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిడి నాతి బుజ్జి పీఎంఏవై 1.0 (బీఎల్‌సీ + గ్రామీణ + జన్మన్) కింద జరుగుతున్న గృహ నిర్మాణ పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు.

మండపేట, కపిలేశ్వరపురం, మండపేట అర్బన్, రాయవరం ప్రాంతాల్లో కలిపి మొత్తం 10,089 గృహాలు చేపట్టగా, వాటిలో 4,271 గృహాలు పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

కేటగిరి వారీగా గణాంకాలు పరిశీలిస్తే ఇంకా ప్రారంభం కాని 853 గృహాలు, బేస్‌మెంట్ లెవెల్ కు దిగువున 873, బేస్‌మెంట్ లెవల్ లోన్2,552, లింటెల్ లెవల్ (ఎల్ఎల్) 891, రూఫ్ లెవల్ (ఆర్ఎల్) 531, రూఫ్ కంప్లీట్ (ఆర్సీ) 118 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు వివరించారు.

మిగిలిన గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ముఖ్యంగా ప్రారంభం కాని మరియు మధ్య దశల్లో ఉన్న గృహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పీడీ హౌసింగ్ ఆదేశించారు. లబ్ధిదారులతో సమన్వయం పెంచి గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఈఈ జీ రాజ్ కుమార్, డీఈఈ, ఏఈలు, ఇతర హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మరింత మెరుగైన సేవలు

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**




**భీమవరం (మనుషులు మట) ఏప్రిల్ 10 :** పశ్చిమగోదావరి జిల్లాలోని జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో, భీమవరం లైన్స్ క్లబ్ మరియు ఒమిక్స్ లేబరేటరీల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తిపరంగా ఎల్లప్పుడూ బిజీగా ఉండటం వల్ల వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే పాత్రికేయులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుంది అన్నారు. అందువల్ల ప్రతి జర్నలిస్టు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, షుగర్ పరీక్షలు తదితర మొత్తం 25 రకాల వైద్య పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. పరీక్షల అనంతరం నిపుణులైన వైద్యులు పాల్గొన్న వారికి వ్యక్తిగతంగా ఆరోగ్య సలహాలు అందజేస్తారు. రక్త పరీక్షల ద్వారా ఏవైనా సమస్యలు గుర్తించినట్లయితే, అవసరమైన తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు సూచనలు కూడా ఇవ్వబడతాయని కలెక్టర్ తెలిపారు. జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఇటువంటి ఆరోగ్య శిబిరాల ద్వారా చాలా సార్లు తెలియని వ్యాధులు ముందుగానే గుర్తించబడతాయని, ఇది భవిష్యత్తులో పెద్ద సమస్యలను నివారించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఇటీవల వీఆర్వోలు, వీఆర్ఏలకు కూడా ఇటువంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

లైన్స్ క్లబ్ స్టేట్ చైర్మన్ సిహెచ్ కృష్ణంరాజు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా ప్రజోపయోగమైన ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా నేడు జర్నలిస్టులకు కూడా మా వంతుగా వైద్యులను ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఒమిక్స్ నెక్స్ట్ జెన్ లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్ముల మురళీకృష్ణ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా ఈరోజు సుమారు 25 పరీక్షలను ఉచితంగా నేడు చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరింత సహకారాన్ని అందించడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.

ఉచిత వైద్య పరీక్షల అనంతరం, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. తొలుత వైద్య పరీక్షల్లో నిర్వహించుకున్న జర్నలిస్టులకు వివిధ విభాగాలకు చెందిన వైద్యనిపుణులు పరిశీలించి తగు వైద్య సలహాలు, సూచనలు, ఉచిత మందులను అందజేశారు. ఉచిత వైద్య శిబిర నిర్వహణలో సేవలందించిన వైద్యులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేసి వైద్య శిబిరం నిర్వాహకులను, వైద్యులను శాలువా, మెమంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, డిఎంహెచ్ఓ డా. జి.గీతాభాయి, డీసీఎచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, డిపిఆర్ఓ తలుపుల నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ స్టేట్ చైర్మన్ లైన్ సిహెచ్.కృష్ణంరాజు, ఒమిక్స్ నెక్స్ట్ జెన్ లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్ముల మురళీకృష్ణ, భీమవరం ఫిమినా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్, జనరల్ మెడిసిన్ డాక్టర్ బి.ఐశ్వర్య, ఆర్థోపెడిక్ డాక్టర్ రఘువీరా, డెర్మటాలజీ డాక్టర్ ప్రియాంక డాక్టర్ సూర్య లలిత, ఆప్తమాలజీ డాక్టర్ శ్వేత, పీడియాట్రిక్ డాక్టర్ శ్రీవిద్య, గైనకాలజిస్ట్ డాక్టర్ శిల్ప, డాక్టర్ స్రవంతి, డాక్టర్ నిరూపమ, డెంటిస్ట్ డాక్టర్ ప్రియాంక, జనరల్ సర్జన్ డాక్టర్ గోపీనాథ్, గ్యాస్ట్రోఎంటరాలజీ డాక్టర్ విజయనంద్, న్యూరాలజీ డాక్టర్ కిరణ్, ఈ ఎన్ టి డాక్టర్ వినయ్ కుమార్, పథాలజీ డాక్టర్ శ్వేతలైన్స్ క్లబ్ అధ్యక్షుడు బండ రాంబాబు, కార్యదర్శి అల్లు తులసి ప్రసాద్, కె.విజయ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ వారాహి అమ్మ వారి ఆలయం లో కుంకుమ పూజలు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** కరప మండలం కొరుపల్లిలో వేంచేసిన శ్రీ కాశీ వారాహి అమ్మవారి కాలయానికి శుక్రవారం ఉదయం నుంచి ఏకధాటిగా భక్తులు వస్తూనే ఉన్నారు. ప్రతి శుక్రవారం ఇక్కడ నిర్వహిస్తున్న కుంకుమ పూజల సందర్భంగా భక్తుల రాక పెరిగింది .కుంకుమ పూజల్లో పాల్గొన్న భక్తులకు చీరలు, అమ్మవారి రూపులు ఇస్తుండడంతో ముత్తైదువులు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఆలయానికి విచ్చేస్తున్నారు. వారందరితో ఆలయ అర్చకులు చెరుకూరి సుబ్బన్న కుంకుమ పూజలు ,లలితా సహస్రనామ పారాయణ చేయించారు .ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేయించారు.

# అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో 67 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు



**రంపచోడవరం మనసులో మాట ఏప్రియల్ 10..** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ స్థానిక అడ్డతీగల హాస్పిటల్ లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా ఈరోజు 67మంది గర్భిణీ స్త్రీ లకు ఉచితంగా వైద్య పరీక్షలు మరియు చికిత్సలు అందించామని డాక్టర్ పి. మహేష్ రెడ్డి తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ సూచనలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిర్వహించు ఈ మంచి కార్యక్రమంను గర్భిణీలైన ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఈ కార్యక్రమంను ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రతినెల కార్యక్రమం 9 10 వ తారీఖున జరుగుతుందని, గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలు నిర్వహిస్తారని ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న దేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి రుచికరమైన భోజనం ఏర్పాటు చేశామని ఎండాకాలంలో చల్లని నీళ్లు త్రాగడానికి ఏర్పాటు చేశామని, ఎండ తగలకుండా త్వరగా పరీక్షలు చేసి వారిని త్వరగా ఇంటికి పంపించే ఏర్పాట్లు చేశామని మహేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీల కోసం ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశంలో గర్భిణీలు ప్రతి ఒక్కరికి రక్తం గురించి వారు తీసుకునే ఆహారం గురించి, వారు ఏ ఆహారం తీసుకుంటూ రక్తం పెరుగుతుందో, చెప్పారు అదేవిధంగా ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. తర్వాత జరగబోయే పరిణామాలు వివరించారు. అదేవిదంగా ఆశా వర్కర్లు, ఎవరైతే గర్భిణీలు ఉన్నారో వారికి తెలియజేయాలని సూచించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ మోమినా అవసరమైన యాంటినెంటల్ వారికి స్కానింగ్స్ చేసారు. ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి ఉచిత రక్త పరీక్షలు,షుగరుపరీక్షలు, యూరిన్ టెస్ట్, లు,అల్ట్రాసౌండ్ శారీరక పరీక్షలు రక్తపోటు బిపి చెకప్ చేసారు. 26మందికి ఐరన్ లోపంగా గుర్తించి వారికి టాబ్లెట్స్ కాలుష్యం సప్లమెంటరీ టాబ్లెట్స్ అందించారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ డాక్టర్స్ అనూష, హర్ష, స్టాఫ్ రామలక్ష్మి, అమ్మాజీ, జానికి, సీత, సునీతా, సుబ్బారావు, దేవుడు, ఊహ, విజయ శానిటేషన్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.



అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను

# ప్రభుత్వం ఆదుకోవాలి

## చేబ్రోలు, ఏకే మల్లవరంలో దెబ్బతిన్న వరి చేలను పరిశీలించిన వంగా గీత

**గొల్లప్రోలు, (మనసులో మాట )ఏప్రిల్ 10:** గొల్లప్రోలు మండలంలో గురువారం కురిసిన అకాల వర్షం, ఉరుములు మెరుపులతో కూడిన సుడిగాలికి చేతికొచ్చిన పంట నీలపాలవ్వడం అత్యంత బాధాకరమని పిఠాపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ ఎంపి వంగా గీతా విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని చేబ్రోలు, ఏకే మల్లవరం గ్రామాల్లో పర్యటించి, నేలకొరిగిన వరి పంటను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదనను ఆమెకు విన్నవించుకున్నారు. వంగా గీత తక్షణమే వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు రూపొందించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతన్నలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పంట నష్టం వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, బాధిత రైతులకు తగిన పరిహారం అందేలా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు జెడ్పీటీసీ సభ్యులు లోవరాజు, ఎంపీపీ రామన్న దొర, ఏకే మల్లవరం సర్పంచ్ మణి బాబు, స్థానిక వై కా పా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బాధిత రైతులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో

# పాలిటెక్నిక్ ఫ్రీ కోచింగ్




**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 10..** ఏలేశ్వరం యు టీ ఎఫ్ టీచర్స్ హోమ్ లో అపుత్ఫ్ ఏ పి యు టీ ఎఫ్ ఏలేశ్వరం మండల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే పాలిటెక్నిక్ ఫ్రీ కోచింగ్ సెంటర్ నందు ఈరోజు యు టీ ఎఫ్ నాయకులచే స్టడీ మెటీరియల్ ను ఆవిష్కరించి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ స్టడీ మెటీరియల్ నిష్ణాతులైన అధ్యాపకులచే యు టీ ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయబడిందని ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కార్యదర్శి జట్ల సోమరాజు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.అబ్బాయి, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం .రాంబాబు, బి .వి .మోహన్ రావు, యు టీ ఎఫ్ నాయకులు ఎస్.గణపతిరావు , కే.ప్రభాకర్ రావు, శిష్టా మూర్తి, వి .విశ్వనాథ్ , రాజశేఖర్, కే.రవి, బి.రాంబాబు పాల్గొనడం జరిగింది.

# విద్యతోపాటు నైతిక విలువలు బోధించడం అవసరం

## - వేడుకగా వీఎల్ పురం నారాయణ స్కూల్ గ్రాడ్యుయేషన్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** చిన్ననాటి నుంచే పిల్లలకు విద్యతో పాటు నైతిక విలువలు బోధించడం అవసరమని నారాయణ స్కూల్ క్లస్టర్ ప్రధాన అధికారి నీరజ అన్నారు. వీఎల్ పురం నారాయణ ఒలింపియాడ్ స్కూల్లో ఈ కిడ్స్, ఈ ఛాంప్స్, విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ కిడ్స్ హెడ్ సుస్మిత, ఈ ఛాంప్స్ హెడ్ మోహిని, క్లస్టర్ ప్రధానాధికారి నీరజ, ఈ ఛాంప్స్ కో-ఆర్డినేటర్ మాధురి, ఈ కిడ్స్ కో-ఆర్డినేటర్ హరిత, హైస్కూల్ కో-ఆర్డినేటర్ గోపినాయుడు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. నీరజ మాట్లాడుతూ పిల్లలు ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాలలో అడుగు పెట్టె ముందు విద్యార్థులను గౌరవ సత్కారాలతో పంపడమే కాకుండా, వారికి నైతిక విలువలు, విద్యలో ఆధునిక బోధనా పద్ధతులను వివరించే ఏకైక పాఠశాల నారాయణ మాత్రమే అని అన్నారు. అనంతరం పిల్లలు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్డీ అధిపతులు, కో-ఆర్డినేటర్లు, సిబ్బంది, సాఫ్ట్ స్కిల్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధనేతర సిబ్బంది, బోధన సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టిడిపి బలోపేతానికి కృషి చేయాలి

## - తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 10..** టిడిపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి పేర్కొన్నారు. రామచంద్రపురం లోని రెండు పోలింగ్ కేంద్రలలో పార్టీ కార్యకర్తలు సమావేశం ఆమె అధ్వర్యంలో నిర్వహించారు. వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో టిడిపి అన్ని వార్డు లో గెలుపొందేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ఇపుడు వార్డుల పునర్విభజన చేస్తున్నారని ఆయా వార్డుల్లో ఉన్న నాయకులు ఎప్పటికప్పుడు జాబితా లు చూడాలని మార్పులు చేర్పులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రతి పక్ష వైసిపి నీ విమర్శించడం కంటే కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని కోరారు. రామచంద్రపురంలో 2, 4 వ పోలింగ్ కేంద్రం లలో సమావేశం నిర్వహించారు. టిడిపి ఇన్ ఛార్జ్ వీరభద్రం టౌన్ టిడిపి అధ్యక్షులు శివ నాగేశ్వరావు , కే ఎస్ ఎస్ లు గడి గోవింద్ ,2 వ బూత్ ఇంచార్జ్ విజయలక్ష్మి సత్యనారాయణ వార్డ్ కౌన్సిలర్ సుధీర్ మేడిశెట్టి సూర్యనారాయణ సూరిబాబు సందీప్ వార్డు పెద్దలు కే ఎస్ ఎస్ లు పాల్గొన్నారు.

# యువనేత దాట్ల పృథ్వీరాజు జన్మదిన వేడుకలు



**ఐ. పోలవరం, ( మనసులో మాట) ఏప్రియల్ 10..** తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు దాట్ల పృథ్వీరాజు జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఆయనపై అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలలో ఉన్న అభిమానం, విశ్వాసం ప్రతి కార్యక్రమంలో స్పష్టంగా ప్రతిబింబించింది. జన్మదిన వేడుకల సందర్భంగా ఉదయం నుంచే నియోజకవర్గం అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ముందుగా ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాలకు చెందిన కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకుని పృథ్వీరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి గ్రామాలు, పట్టణాల్లో అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ప్రతి ప్రాంతంలో యువత, మహిళలు, పార్టీ శ్రేణులు కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నలుమూలలా భారీ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పృథ్వీరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. పృథ్వీరాజు నాయకత్వాన్ని ప్రశంసిస్తూ పలువురు నాయకులు మాట్లాడుతూ, ఆయన ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడని, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతలో ఆయనకు ఉన్న క్రేజ్, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ఈ వేడుకల ద్వారా మరింత స్పష్టమైందని తెలిపారు. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలు కేవలం ఒక వ్యక్తిగత వేడుకగా కాకుండా, ప్రజలతో పృథ్వీరాజుకు ఉన్న బలమైన అనుబంధాన్ని, ఆయనపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించిన ప్రజా ఉత్సవంగా మారాయి..

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయయుల రాష్ట్ర విద్యా సదస్సు విజయవంతం చేయండి

## - యుటిఎఫ్. కూనవరం



**రంపచోడవరం మనసులో మాట ఏప్రియల్ 10..** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫేడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 12 ఏప్రిల్ 2026 న రంపచోడవరం లో జరిగే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు ను విజయవంతం చేయాలనీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా ఆశ్రమ బాలికల పాఠశాల నర్సింగపేట పాఠశాలలో యుటిఎఫ్. కూనవరం మండల శాఖ బృందం క్యాపెయిన్ చేస్తూ ఉపాధ్యాయుల సమస్యలు సేకరణ కొరకు యుటిఎఫ్. అధ్యక్షులు ఎ. నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు మాట్లాడుతూ బోధన చేయాల్సిన ఉపాధ్యాయులు వార్డెన్ గా పనిచేయాల్సివస్తుందని, కనీస వసతులు లేని హాస్పిటల్ రాత్రి డ్యూటీల పేరుతో ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురిచేయడం సరికాదని అధికారుల వైఖరి వల్ల నాణ్యమైన విద్యకు గిరిజన విద్యార్థులు దూరమవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కొరకు రంపచోడవరం లో జరిగే రాష్ట్ర విద్యా సదస్సు కు భారీ సంఖ్యలో ఉపాధ్యాయలు హాజరు కావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కాంతమ్మ, రీనా రాయ్, రమాదేవి, సీత కుమార్,కౌసల్య,దేశయ్య పాల్గొన్నారు.

మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



## గొల్లపాలెంలో కర్రలతో దాడి

### ఇద్దరికి గాయాలు

**కాజులూరు (మనసులో మాట) మార్చి 10..**కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో గురువారం రాత్రి కర్రలతో దాడి జరిగిన ఘటన కలకలం రేపింది. ఈ సంఘటనలో ఇద్దరు యువకులు గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం గొల్లపాలెం పోలీసుల వివరాల ప్రకారం, గ్రామంలోని సాయిబాబా టెంపుల్ వీధికి చెందిన ధర్మాది హరి వీర భద్రారావు (21) తన స్నేహితుడు వనమాది వీరబాబు (28)తో కలిసి గురువారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో వీధిలో కూర్చుని ఉన్నారు. ఈ సమయంలో మణి, హర్ష, వంశీ, ప్రసాద్, మహేష్, చక్రి, సాయిలు అనే వ్యక్తులు అక్కడికి వచ్చి పాత వివాదం కారణంగా వారిపై కర్రలతో దాడి చేసినట్లు తెలిపారు.
ఈ దాడిలో హరి వీర భద్రారావుకు తల మరియు చేతిపై గాయాలు కాగా, వీరబాబుకు తల మరియు కనుబొమ్మ వద్ద గాయాలయ్యాయి. అడ్డుకోవడానికి వచ్చిన వీరబాబుపై కూడా నిందితులు దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని వెంటనే కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుండి అందిన సమాచారంతో గొల్లపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## గ్రామ స్థాయి నుండీ జనసేన పార్టీ బలోపేతానికి పని చేయాలి

### గ్రామం లో 1800 సభ్యత్వం అంటే చిన్న విషయం కాదు

### సాధక్ లను సన్మానించిన నేతలు



**కపిలేశ్వరపురం (మనసులో మాట) ఏప్రిల్ 10..**ప్రజలకి సుపటి పాలన అందించాలనే లక్ష్యం , ఉత్తమ ఆశయాలతో ఏర్పాటు అయిన జనసేన పార్టీ ని గ్రామ స్థాయి లో బలోపేతం చేయాలని, అ పార్టీ నాయకులు పిల్లా బసవ రాజు పేర్కొన్నారు. కపిలేశ్వర పురం మండలం అంగర గ్రామం లో పార్టీ అధినేత ఆదేశాల మేరకు గ్రామ స్థాయి లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జనసేన పార్టీ సభ్యత్వాలు అంగర గ్రామంలో 1800 పైగా సభ్యత్వాలు చేసిన సాదక్ లను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం వారిని సత్కరించారు.గత ఏడాది 670 సభ్యత్వాలు ఉండగా ప్రస్తుతం 1800 పైగా సభ్యత్వాలు చేయడం చాలా ఆనందకర మని పిల్ల బసవరాజు పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు నాయకులు సైనికులు అందరూ సాదక్ లకు అభినందనలు తెలపడం జరిగింది జరిగిన కార్యక్రమంలో కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకుని ఏ విధంగా జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించిన విధంగా ముందుకు వెళ్లాలన్నారు.అనే అంశం పై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, సైనికులు,వార్డు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# శంఖవరం పంచాయతీలో నిధుల దుర్వినియోగం

**- ప్రజల సొమ్మును తప్పుదారి పట్టిస్తున్నారని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ ఆరోపణ**

**- దాటవేత ధోరణిలో అధికార యంత్రాంగం - త్వరలోనే ఆరోపణలపై వివరణ ఇస్తానన్న పంచాయతీ కార్యదర్శి**



**శంఖవరం (మనసులో మాట) ఏప్రిల్ 10..** కాకినాడ జిల్లా శంఖవరం మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో సామాజిక కార్యకర్త మేకల కృష్ణ, తన స్వగృహం నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేకల కృష్ణ మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నాయకులు సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, శంఖవరం గ్రామంలో జగనన్న కాలనీ పేరిట అసలు లబ్ధిదారులు తప్పించి, నిబంధనలకు విరుద్ధంగా రెండంతస్తుల భవనాలు మరియు 10 ఎకరాల పొలము ఉన్న వాళ్ళకి ఇళ్ల స్థలాలు కేటాయించారని ఆరోపించారు. అంతేగాక శంఖవరం గ్రామంలో కొంతమంది ఇళ్ల స్థలాల లబ్ధిదారుల నుండి ఒక్కొక్కరి దగ్గర సుమారుగా లక్ష రూపాయల వరకు ఇవ్వాలని బెదిరించారన్న విషయం తెలుసుకున్న మేకల కృష్ణ లబ్ధిదారులను జిల్లా జాయింట్ కలెక్టర్ వారి దగ్గరకు తీసుకువెళ్లే సమస్యను వివరించి పరిష్కారం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంఖవరం గ్రామంలో 2022- 23 సంవత్సరంలో తీర్మానం చేసి నిర్మించిన మార్కెట్ బిల్లుల చెల్లింపులో భారీ అవినీతి జరిగిందని తెలిపారు. శంఖవరం గ్రామ పంచాయతీ సంబంధించిన బ్యాంకు ఖాతాకు 18,30,757 రూపాయలు జమ అవ్వగా మార్కెట్ లో షాపులు నిర్మాణం కొరకు 10 బిల్లుల రూపంలో 16, 8,246 రూపాయలు ఒకేరోజు విత్ డ్రా చేయడం జరిగిందని, సదరు ఖర్చులు వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా అడుగుగా తిరిగి కొద్ది రోజుల్లోనే 1,92,971 సదరు బ్యాంకు ఖాతాకు తిరిగి చ చెల్లించి ఉన్నారని తెలిపారు. తిరిగి చెల్లించిన డబ్బులను ఎవరి అనుమతితో డ్రా చేశారని అధికారులను సమాచారం అడుగగా దాటవేత ధోరణి తో సమాధానం దాట వేస్తున్నారని తెలిపారు. పంచాయతీ పన్ను వెయ్యి రూపాయలు ఉంటే నలుగురు అధికారులు వచ్చి పన్ను వసూలు చేసి రోజులు ఉన్నాయని,లక్షల రూపాయలు ప్రజల సొమ్ము కాజేస్తున్న చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని అభివృద్ధికి సహకరించాలని, ప్రజా సమస్యలపై పోరాటానికి తనకు సహకారం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పగడాల మోహన సన్యాసిరావు,బొమ్మిడి సత్యనారాయణ, రేలంగి దొంగబాబు,ఆకుల చిట్టిబాబు, గవరసాని దొంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగర లో ప్రత్యేక వైద్య పరీక్షలు



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) ఏప్రిల్ 10..** ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమములో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంగర నందు డా. జె.అనూజ ప్రియాంక ఆధ్వర్యంలో 25 మంది గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు మరియు 2మందిని హైరిస్క్ గర్భిణీలు గా గుర్తించి, ప్రత్యేక వైద్య సదుపాయము నిమిత్తము సిహెచ్సి, కపిలేశ్వరపురం తరలించారు.

ఈ కార్యక్రమములో డాక్టర్ జె. అనూజ ప్రియాంక డాక్టర్ వి. శ్రీ పూర్ణ కళ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఎర్లీ నమోదు, రెగ్యులర్ హెల్త్ చెకప్, పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు, ప్రసవ ప్రణాళిక ఏర్పాటు, ఆసుపత్రిలో ప్రసవించడం వల్ల ప్రాముఖ్యత, ఆరోగ్య ఆసరా, 108, 102, వాహనాల సేవలు, రక్త హీనత గుర్తించిన గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు, వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితరుల విషయాలు గూర్చి తెలియజేశారు.

ఈ కార్యక్రమమునకు వచ్చినటువంటి గర్భిణీలకు బ్రెడ్, ఫ్రూటీ వేరుశనగ చిక్కిలను డాక్టర్ అనూజ ప్రియాంక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఇఓ జె. మల్లికార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి రామారావు, హెల్త్ విజిటర్ టీ మేరీ మణి, హెల్త్ సూపర్ వైజర్ ఎం.నాని బాబు, స్టాఫ్ నర్స్ జె. బంగారు పాప, ల్యాబ్ టెక్నీషియన్- అలీ, ఫార్మసిస్ట్ ప్రిస్కిల్లా, యమ్.ఎల్.హెచ్.పి.- కె.రమాదేవి, ఎన్.దేవి ఆరోగ్య కార్యకర్తలు - దుర్గ, బేబి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీబీఐ సబ్ ఇన్స్పెక్టర్ గా కంచర్ల రాజీవ్

**కోరుకొండ (మనసులో మాట), ఏప్రిల్ 10:** భారతదేశ అత్యున్నత అగ్రగామి దర్యాప్తు సంస్థ అయిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) సబ్ ఇన్స్పెక్టర్ గా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ గ్రామానికి చెందిన కంచర్ల రాజీవ్ ఎంపికయ్యారు. కోరుకొండ గ్రామానికి చెందిన కంచర్ల వెంకటరమణ, పావనిల కుమారుడైన రాజీవ్ సివిల్ ఇంజినీరింగ్ ఐఐటీ భువనేశ్వర్ లో పూర్తి చేశారు. ఇంజినీరింగ్ పూర్తయ్యాక వివిధ పోటీ పరీక్షలలో పాల్గొని సీబీఐతో పాటు ఇండియన్ బ్యాంకు పీఓ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు పీఓగా కూడా సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా కోరుకొండ గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు రాజీవ్ ని అభినందించారు. కోరుకొండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓలేటి సూర్యనారాయణ మూర్తి, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ కటకం చలం, బీజేపీ నాయకుడు పచ్చారి నరసింహమూర్తి, టీడీపీ నాయకుడు కట్టా సత్తిబాబు, వైసీపీ నాయకుడు పసుపులేటి బుల్లియ్య నాయుడు తదితరులు అభినందిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత కఠినతరమైన పోటీ పరీక్షలలో విజయం సాధించడం అభినందనీయం అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలో ఇన్స్పెక్టర్ గా రాజీవ్ ఎంపిక కావడంతో పాటు కోరుకొండకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడం గర్వకారణం అని కొనియాడారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు పిఠాపురం క్రీడాకారిణి ఎంపిక..

### అస్సాంలోని గౌహతి లో జరిగే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ఐశ్వర్య సూర్య దీపిక ప్రాతినిధ్యం



**పిఠాపురం,( మనసులో మాట) ఏప్రిల్ 10 :** పిఠాపురం పట్టణానికి చెందిన బాక్సర్ జె. ఐశ్వర్య సూర్య దీపిక జాతీయ స్థాయి యూత్ ఉమెన్ బాక్సింగ్ పోటీలకు ఎంపికై సత్తా చాటింది. మార్చి నెలాఖరులో విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యూత్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో ఐశ్వర్య అద్భుత ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించింది. ఈ నెల 13వ తేదీ నుండి 20వ తేదీ వరకు అస్సాం రాష్ట్రం, గౌహతి లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఆమె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొంటున్నట్లు కోచ్ పి. లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, సభ్యులు పి. కృష్ణలు ఐశ్వర్యను కలిసి అభినందించారు. ఆమెకు శాలువా కప్పి సన్మానించి, జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి పిఠాపురం పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాభిమానులు, ఐశ్వర్య కుటుంబ సభ్యులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# తాతపూడి కి పిహెచ్డి ప్రధానం

**కాజులూరు (మనసులో మాట) మార్చి 10..** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 16వ మరియు 17వ స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం రాజమహేంద్రవరంలోఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ స్నాతకోత్సవంలో కాకినాడ జిల్లా కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన తాతపూడి వెంకటేశ్వరరావుకు పి హెచ్ డి పట్టాను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసన్నకుమారి అధ్యక్షత . రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై పట్టాను ప్రధానం చేశారు. పి.ఆర్. గవర్నమెంట్ కళాశాల (అటానమస్) నుండి మొట్టమొదటి డాక్టరేట్‌ను ఆయన సాధించడం గర్వకారణమైంది. 141 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ కళాశాల జువాలజీ విభాగానికి ఇదే తొలి పిహెచ్.డి. అవార్డు కావడం విశేషం. వెంకటేశ్వరరావు "ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ బేలో స్టేబుల్ కార్బన్ (టేజ) మరియు నైట్రోజన్ (బేచీ) ఐసోటోపిక్ సిగ్నేచర్లు: పార్టిక్యులేట్ ఆర్గానిక్ మ్యాటర్ (గాపీ) మరియు జూప్లాంక్టాన్ విశ్లేషణ" అనే అంశంపై పరిశోధన చేశారు. మూడు సంవత్సరాల పాటు కాకినాడ బేలోని 11 స్టేషన్లలో నమూనాలు సేకరించి, కార్బన్-నైట్రోజన్ ఐసోటోప్ అధ్యయనాల ద్వారా సముద్ర జీవ వ్యవస్థలో ట్రోఫిక్ డైనమిక్స్, ఫుడ్ వెబ్‌లో శక్తి ప్రసరణ వంటి అంశాలను విశ్లేషించారు. ఈ పరిశోధనను జువాలజీ విభాగానికి చెందిన డాక్టర్ ఎన్. శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో పూర్తి చేసినట్లు విశ్వవిద్యాలయం తెలిపింది. పట్టా స్వీకరించిన అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తన తల్లిదండ్రులు వాడపల్లి మరియు రత్నమ్మ ఆశయాలను నెరవేర్చేందుకు కష్టపడి చదివానని, ఈ విజయం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని భావోద్వేగంగా తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు, పి ఆర్ కళాశాల అధ్యాపకులు , కాజులూరు తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ కుయ్యరు గ్రామస్తులు విద్యార్థులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# అనపర్తి ఆసుపత్రిలో వైద్య ఉద్యోగుల నిరసన




**అనపర్తి( మనసులో మాట)ఏప్రిల్ 10:** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడవ రోజు అనపర్తి ఏరియా ఆసుపత్రిలో వైద్య ఉద్యోగులు తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు పిఆర్సి కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస టైమ్ స్కేల్ అమలు చేయడంతో పాటు, 35 రోజుల సాధారణ సెలవులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో 100% గ్రాస్ శాలరీ అమలు చేయడంతో పాటు, వారికి రెగ్యులరైజేషన్ కల్పించాలనే డిమాండ్ చేసారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం స్పందించి, న్యాయం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించే వరకు ఈ నిరసనలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, కౌన్సిలర్ చైతన్య రాజు, రేడియోగ్రాఫర్ విజయకుమార్, ల్యాబ్ క్రాంతి, ఫార్మసిస్ట్ మీనా మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్టేజ్ ఏడవ సౌత్ ఇండియా అడ్వకేట్ క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ జట్టుకు

# చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ విజేతలకు ఘన సన్మానం





**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** ప్రెస్టేజ్ 7వ సౌత్ ఇండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు బెంగళూరులో ఘనంగా నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ధార్వాడ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి మొత్తం 6 జట్లు పాల్గొన్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ క్రికెట్ టీమ్ అద్భుతమైన ప్రదర్శనతో విజేతగా నిలిచి రాష్ట్ర గౌరవాన్ని మరింత పెంచిందన్నారు. ఈ విజయోత్సవాన్ని పురస్కరించుకొని హైకోర్టులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్. ధీరజ్ సింగ్ ఠాగూర్ హైకోర్టు న్యాయమూర్తి రఘునందన్ రావు కే. శ్రీనివాస్ రెడ్డి విజేతగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ క్రికెట్ జట్టును ఘనంగా సన్మానించారు. జట్టులోని ప్రతి క్రీడాకారుడిని విడివిడిగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. సురేష్ కుమార్ , బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కూడా పాల్గొన్నారు. అనంతరం, విజేత జట్టుతో కలిసి గౌరవ అతిథులు గ్రూప్ ఫోటోలు దిగుతూ అందరినీ అభినందించారు. మొత్తంగా ఈ విజయం ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ క్రికెట్ జట్టుకు మాత్రమే కాకుండా, మొత్తం న్యాయవాద సమాజానికి గర్వకారణంగా నిలిచింది.

# జిల్లాపరిషత్ హైస్కూల్ కి ఆకస్మిక తనిఖీ

## పర్యటనకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

## ఆహార పదార్థాలు నాణ్యతగా లేకపోవడం, పాత్రలు అపరిశుభ్రంగా ఉండడం గమనించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 10 :** మధ్యాహ్న భోజనం అందిస్తున్న బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ పై అధికారులకు ఫిర్యాదు పై అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లాపరిషత్ హైస్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసి, అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యత లేకపోవడానికి గుర్తించి పై అధికారులకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పి. ఎమ్. పోషణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుంది. ఇటీవల కాలంలో అనేక చోట్ల మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేయడం జరిగింది. వారి ఆదేశాల మేరకు ఈరోజు అనపర్తి శ్రీ రామారెడ్డి ఉన్నత పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ అనే సంస్థ స్కూళ్లకు భోజనాన్ని అందించడం జరుగుతుంది. ఈరోజు మెనూ ప్రకారం పప్పు ఆకుకూర, ఒక గుడ్డు, చిక్కి ఇవ్వాల్సిన అవసరం ఉంది. గుడ్డు చూస్తే వాడిన నూనె మరలా మరలా వాడి ఫ్రై చేసినట్లుగా ఉంది. అంతేకాకుండా గుడ్లు కూడా ఒక విధమైన వాసన రావడం జరుగుతుంది. దాని పైన ఉన్న పెంకులు కూడా సరిగ్గా తొలగించని పరిస్థితి. అన్నం గట్టిగా ఉండడం, ముద్దలుగా ఉండడం, పప్పు ఆకుకూరని పరిశీలిస్తే అందులో ఆకుకూర ఎక్కడుందో వెతుక్కోవలసిన పరిస్థితి కనబడింది. పైగా అది పప్పులా కాకుండా సాంబార్ లాగా కనపడే పరిస్థితి. ఈ ఆహారం తీసుకొచ్చిన పాత్రలు కూడా అపరిశుభ్రంగా ఉండటం గమనించడం జరిగింది. ఆరోగ్యకరమైన ఆహారం అందించి పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పాలకు భిన్నంగా ఇక్కడ జరుగుతా ఉంది. దీనిపై నేను జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ లో ఫిర్యాదు చేసి విచారణ జరపమని కోరడం జరిగింది. ఈ బుద్ధవరపు ఛారిటబుల్ ట్రస్ట్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. గత రెండేళ్లుగా మేము అనేక స్కూల్స్ కి వెళ్ళినప్పుడు అక్కడ విద్యార్థుల నుండి, ఉపాధ్యాయుల నుండి కంప్లైంట్స్ రావడం జరుగుతా ఉంది. అందువల్ల తగు విచారణ చేసి, చర్యలు తీసుకొని విద్యార్థులకు ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందేలా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రి గారికి కూడా నేను ఫిర్యాదు చేస్తాను. ఇక్కడ ఉపాధ్యాయులు కూడా ఉదాసీన వైఖరి అవలంబిస్తూ పిల్లలకు ప్రతిరోజూ ఏవిధమైమ ఆహారం అందుతుంది అనేది గమనించకుండా వ్యవహరిస్తున్నారు అనేది అర్థం అవుతుంది . ఉపాధ్యాయులు శ్రద్ధ వహిస్తే విద్యార్థులకు అందే ఆహారంలో లోపాలు జరగవు. తప్పనిసరిగా ఈ లోపాలను సరిదిద్దేందుకు నేను కృషి చేస్తాను. బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ వారు కూడా సాధ్యం కాకపోతే వదిలి పెట్టాలి తప్ప ఇలాంటి ఆహారాన్ని అందించడం సరైన విధానం కాదని హెచ్చరిస్తున్నాను అన్నారు.

# సమాజం లో ప్రతీ ఒక్కరూ సేవాభావం కలిగి వుండాలి

## - నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** కాకినాడ లో పేద ప్రజల పట్ల ప్రతిఒక్కరు సేవా భావం కలిగివుండాలని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు.

ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సోదరులు పృథ్వీరాజ్ జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండపాక సుబ్బు ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొట్లూరు సత్యవతి స్థానిక కనకదుర్గమ్మ వారి గుడిలో ప్రత్యేకమైన పూజలు అభిషేకాలు చేయించి అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం భారీకే కట్ చేసి చెరుకురి ,సాయిరాం వర్మ ఏర్పర్చిన ఐదు కేజీల రైస్ బస్తాలు దుప్పట్లు చీరలు బిరియాని పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనుబంధంగా ఏర్పాటు చేసిన నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర వ్యాప్తంగా గత 1500 రోజులుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపా జగదీష్, బత్తుల సూర్య ప్రసాద్, కాలడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## జలధార జలహారతి 100 రోజుల ప్రణాళిక

### ఇరిగేషన్ పనుల గుర్తింపుపై అధికారులతో...

### ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** జిల్లాలో జల ధార జల హారతి వందరోజుల ప్రణాళికకు సంబంధించి ఇరిగేషన్ కాలువల కింద ప్రస్తుతం చేపట్టిన పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే పనులపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఇరిగేషన్, డ్రైన్స్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కాకినాడ జిల్లాలో జగ్గంపేట, కాకినాడ రూరల్, పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఇరిగేషన్ పనులు ఏలేరు ఆధునికరణ, సుబ్బారెడ్డి సాగర్ ఇతర ప్రాంతాల్లో గతంలో చేపట్టిన పనులు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జలధార జలహారతి కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున జల సంరక్షణ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలోని నీటి వనరులు, ఇరిగేషన్ కాలువలను పెద్ద ఎత్తున బలోపేతం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో వివిధ నియోజకవర్గాలకు పరిధిలోని ఇరిగేషన్ పనులనులకు సంబంధించి చేపట్టాల్సిన పనులను వెంటనే గుర్తించి, ప్రతిపాదనను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏలేరు ఈఈ శేషగిరిరావు, డ్రైన్స్ ఈఈ కిషోర్, పీఐపీఎల్ఎంసీ తుని ఎస్ఈ ఏసుబాబు, ధవలేశ్వరం ఐఎస్ఎల్ఎంసీ- 2 ఈఈ రాజేశ్వరరావు, పోలవరం ఎల్ఎంసి ఈఈ శ్రీనివాసులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొండోలు పంచాయతీలో జలధార

### నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత




**రంపచోడవరం (మనసులో మాట) ఏప్రిల్ 10..** నీటి భద్రత నీటి సంఘాల బాధ్యత అనే అంశంపై 100 రోజుల కార్యక్రమంలో గొండోలు గ్రామపంచాయతీలో వివిధ చెరువులకు సంబంధించి పనులుకు ఆమోదం తెలియజేయుటకు గొండోలు సచివాలయంలో స్పెషల్ అధికారి అడ్డతీగల ఐసిడిఎస్ సిడిపిఓ పి క్రాంతి కుమారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఈ సభకు హాజరైన వారు టిడిపి అరకు పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రెటరీ వై రత్న కుమారి నాయకులు, గొల్లె నిశాంత్ భూతి ఇంచార్జ్ కంభం రాంబాబు కారు నాగరాజు అలాగే పంచాయతీ గ్రామ కార్యదర్శి ప్రజలు, రైతులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కాకినాడలో చెత్తనుంచి సంపద

## - సేంద్రియ ఎరువుల తయారీలో కాకినాడ కార్పోరేషన్ ముందడుగు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** కాకినాడ నగరపాలక సంస్థ చెత్త నిర్వహణలో వినూత్న చర్యలు చేపడుతూ వేస్ట్ టు వెల్త్ భావనను విజయవంతంగా అమలు చేస్తోంది. నగర ప్రజల నుంచి సేకరించిన తడి, పొడి చెత్తను వినియోగించి సేంద్రియ ఎరువులను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. శుక్రవారం రెవెన్యూ కాలనీలో ఉన్న సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాన్ని కమిషనర్ ఎన్.వి.వి సత్యనారాయణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న ఎరువుల తయారీ విధానాన్ని పర్యవేక్షకులు నవీన్ అధికారులకు వివరించారు. కేంద్రంలో ఉత్పత్తి చేస్తున్న సేంద్రియ ఎరువులతో నిర్వహిస్తున్న తోటలను కూడా కమిషనర్ పరిశీలించారు. కేంద్రంలో చిక్కుడు, వంకాయ, సోరకాయ, అరటి, గోరింటాకు, తోటకూర వంటి పంటలను సేంద్రియ పద్ధతిలో



పండిస్తున్న విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కేంద్రానికి అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్న కమిషనర్, త్వరలో జరగనున్న స్వచ్ఛ సర్వేక్షణ దృష్ట్యా అవసరమైన అన్ని సదుపాయాలను తక్షణమే కల్పించాలని ఆదేశించారు. అలాగే కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజల నుంచి సేకరించిన చెత్తను ఎరువులుగా మార్చి తిరిగి ప్రజలకే అందించడం ద్వారా సంపద సృష్టిస్తున్నామని తెలిపారు. ఎటువంటి రసాయనాలు లేకుండా తయారైన ఈ సహజసిద్ధ ఎరువులు ఇంటి తోటలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. బయట మార్కెట్లో కిలో సేంద్రియ ఎరువు రూ. 100 వరకు ఉండగా, కార్పొరేషన్ కేవలం రూ. 20 రూపాయలకే అందిస్తోందని తెలిపారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ వద్ద ఈ ఎరువులను విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



అంతకుముందు బొందగుంట లోని కేంద్రీకృత పొడి వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం, ఆర్గానిక్ ఫార్మింగ్ కేంద్రాలను కూడా కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్.ఇ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఈఈలు కవకరావు, అర్జున్, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, ఇన్స్పెక్టర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలేకుర్రు మాజీ సర్పంచ్ నూకరాజు సేవలు ప్రశంసనీయం

## - నూకరాజు దంపతులకు ఘన సత్కారం



**తాళ్ళరేవు (మనసులో మాట) ఏప్రిల్ 10:** మండల పరిధిలోని పోలేకుర్రు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, నూకరత్నం దంపతులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ దంపతులను పూలమాలలు దుస్సాలువలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఐదేళ్ల కాలంలో సర్పంచ్ హోదాలో నూకరాజు చేసిన నిస్వార్థ సేవలను కొలువురు నేతలు కొనియాడారు. అవినీతికి తావు లేకుండా గ్రామపంచాయతీలో అనేక సేవలు అందించారని అభినందించారు. ఈ సందర్భంగా నూకరాజు దంపతులను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుడు కాశి రవీంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దున్నా జనార్ధనరావు, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి ఉంగరాల సంతోష్, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దడాల జగదీశ్వరరావు, మాజీ సర్పంచులు పంపన రామకృష్ణ, రేవు మల్లేశ్వరి, పెయ్యల మంగేష్, దడాల జగదీశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం.విజయలక్ష్మీ, నాయకులు అంకాడి అంజిబాబు, ఎరికె దుర్గమ్మ, బొంతు మోహన్, నిమ్మకాయల మూర్తి, ఏడిద చంద్ర శేఖర్ పంచాయతీ, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ బ్రాంచ్ ద్వారా ఇన్సూరెన్స్ సొమ్ము అందజేత



**గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 10:** గండేపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్లోని ఖాతాదారుల కుటుంబాలకు బ్యాంక్ రీజినల్ మేనేజర్ డి ప్రసాదరావు ఇన్సూరెన్స్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండేపల్లి బ్రాంచ్ లో ఇన్సూరెన్స్ చేసి మరణించిన మురారి గ్రామానికి చెందిన ఏవి చౌదరి, గండేపల్లి గ్రామానికి చెందిన బివిన్ వివి రంగబాబు లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి నామినీ లు శశి చౌదరి కి 40 లక్షలు, నాగ సీత కు 20 లక్షల రూపాయల సొమ్మును అందజేసినట్లు ప్రసాదరావు తెలిపారు. ఇన్సూరెన్స్ కట్టిన వారు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే బీమా సొమ్ము అందుతుందన్నారు. రూ. వెయ్యి ఇన్సూరెన్స్ చేసిన కుటుంబానికి రూ. 20 లక్షలు, 2 వేలు ఇన్సూరెన్స్ చేసిన వారికి రూ. 40 లక్షలు ఆ భీమా సొమ్మును అందించడం జరిగిందన్నారు.



## హోమియోపతి పితామహుడు హానిమెన్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** హోమియోపతి పితామహుడు హనిమన్ జయంతి అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రమణయ్య పేట లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హోమియోపతి వైద్యులు డాక్టర్ సలాది సూర్య కిరణ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన హోమియోపతి పితామహుడు హనీమన్ గూర్చి మాట్లాడుతూ 1755 ఏప్రిల్ 10న జర్మనీలో జన్మించారని అన్నారు. ఆయన జయంతిని ప్రపంచ హోమియోపతి దినోత్సవం గా జరుపు కుంటున్నామని అన్నారు. మందు గాడత తగ్గే కొద్దీ దాని సామర్థ్యం పెరుగుతుందనే నూతన సిద్ధాంతంతో హోమియో మందును కనుగొన్నారని డాక్టర్ సూర్య కిరణ్ తెలిపారు. విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్య విధానం హోమియోపతన్నారు. సురక్షితమైన, సహజమైన చికిత్స హోమియోపతి ద్వారా లభిస్తుందని అన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ సూర్య కిరణ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి. పార్థసారథి, రాజా తదితరులు పాల్గొన్నారు.

### ప్రగతి లో మల్టీ మోడల్
## ఏఐ ఫ్యూజన్ పై వర్క్ షాప్




**గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 10:** గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరంగ్ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్ విభాగం వారి ఆధ్వర్యంలో బి టెక్ మూడవ సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్ విద్యార్థినీ,విద్యార్థులకు మూడు రోజుల వరకు మల్టీమోడల్ ఏఐ ఫ్యూజన్ జెనరేటివ్ నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్,కంప్యూటర్ విజన్ అనే అంశం పై మూడు రోజుల పాటు స్టూడెంట్ వర్క్షాప్ నిర్వహించామని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా డా మస్జిద్ షేక్,జెటాకోడింగ్ ఇన్నోవేటివ్ సొల్యూషన్స్, బెంగుళూరు వారు విచ్చేసారని తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఇటువంటి నూతన టెక్నాలజీల గురించి విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ వారిని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం వి హరనాధబాబు,వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్,కె సత్యనారాయణ, జి నరేష్,ఎ రాధాకృష్ణ,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# 17 వ రోజుకు జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహారదీక్ష

**- జిజిహెచ్ అధికారుల ఆదేశాలు లెక్కచేయని కాంట్రాక్టు సంస్థ**
**- ఎఐటియుసి నాయకుల తప్పుడు ప్రచారాలు సెక్యూరిటీ గార్డ్స్ అర్థం చేసుకోవాలి...**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మరియు రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద మార్చి 25 న ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 17వ రోజైన శుక్రవారం కూడా నిర్వహించారు. సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిజిహెచ్ లో సెక్యూరిటీ గార్డ్స్ కి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం నిర్లక్ష్యం వీడి సెక్యూరిటీ గార్డ్స్ తో చర్చలు జరపాలన్నారు. సెక్యూరిటీ కాంట్రాక్ట్ యాజమాన్యం దిగి వచ్చేవరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగుతుందన్నారు. సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ అధికారుల ఆదేశాలు కూడా సెక్యూరిటీ కాంట్రాక్ట్ సంస్థ లెక్కచేయడం లేదంటే వారి నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. సెక్యూరిటీ ఇంచార్జి తాను కార్మికులకు చేస్తున్న అన్యాయం అధికారులపై నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్షుడు లంకే ధర్మ మాట్లాడుతూ తాము చేస్తున్న పోరాటం పై ఎఐటియుసి నాయకుల తప్పుడు ప్రచారాన్ని సెక్యూరిటీ గార్డ్స్ అర్థం చేసుకోవాలన్నారు. కాంట్రాక్టు ప్రారంభమై 10 నెలలు పూర్తయినా ఎఐటియుసి నాయకులు జీతాలు పెంపుదల గురించి, సెలవుల గురించి కాంట్రాక్టు సంస్థను ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. సిఐటియు ఆధ్వర్యంలో దశలవారీగా జీతాలు పెంచాలని, క్యాజువల్ సెలవులు అమలు చేయాలని పోరాడుతుంటే, కాంట్రాక్టు సంస్థ కక్షసాధింపు గా 5 గురిని విధులకు దూరం చేసారన్నారు. జీతాలు పెంపుదల, క్యాజువల్ లీవులు అమలు గురించి సెక్యూరిటీ గార్డ్స్ అందరూ కలిసి పోరాడుదాం అని తెలిపారు. 17 వ రోజు దీక్షల్లో సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె. భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి, ఎస్. శివగంగ లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణతో పాటు చెక్కా ధర్మారావు, అప్పన్న, బాలరాజు, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, సోమరాజు, ఆదినారాయణ, దీపక్, సత్యవతి, విజయ, కామేశ్వరి ,రామకృష్ణ, భాస్కరరావు, షఫీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, పోర్ట్ యూనియన్ నాయకులు ఆవుల కాశీ లు సంఘీభావం తెలిపారు .

# బాధితునికి వైసిపి నేత రమణారావు ఆర్థిక సాయం




**అయినవిల్లి ( మనసులోమాట) ఏప్రిల్ 10:**అయినవిల్లి మండలం అయినవిల్లి పెదపేట కు చెందిన పాము ఆదిత్య కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధప డుతున్నాడు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు శుక్రవారం అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆదిత్య కు ఆర్థిక సాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన రమణారావు కు ఆదిత్య అతని తండ్రి సుబ్బారావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాగాపు ఈశ్వరరావు, సాదే కోటేశ్వరరావు, పాము వెంకటరమణ, కుంచే రాజేశ్వరి, మాగపు సిద్దార్థ, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, నాయకులు నేలపూడి సుగంధ కుమార్,పందిరి సుబ్బరాజు,పెనుమాల దొరబాబు, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు ఎం.వినోద్, పరమట రాజేష్, విప్పర్తి రమేష్,ముత్తాబత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ చక్కని వేదిక

**- కాకినాడ సిటీ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. శుక్రవారం కాకినాడ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు నగరంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజలు భారీగా తరలివచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. మొత్తం 132 మంది ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్వయంగా విని, సంబంధిత శాఖ అధికారులకు తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు.ప్రధానంగా నగరంలో దోమల సమస్య తీవ్రంగా ఉందని, రాత్రి వేళల్లో వీధిలైట్లు వెలగడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నదని, పార్కుల్లో లైటింగ్ సదుపాయాలు కల్పించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రజలు తమ అర్జీల్లో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి సమస్యను ఆయా విభాగాల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యలు వెంటనే పరిష్కరించలేని పరిస్థితుల్లో, వాటిపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.వి సత్యనారాయణ, అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఎన్ డి ఏ కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## జనరిక్ మందులతో ఆరోగ్యానికి మేలు

### ఎస్ఎస్ ఫార్మసీ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల

**తాళ్లరేవు, (మనసులో మాట) ఏప్రిల్ 10:** స్థానిక ప్రధాన రహదారిలో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటుచేసిన ఎస్ఎస్ ఫార్మసీ జనరిక్ మెడికల్ షాప్, హోల్ సేల్ అండ్ రిటైల్ దుకాణాన్ని ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుబ్బరాజు మాట్లాడుతూ తక్కువ ధరకే లభిస్తున్న జనరిక్ మందులను ప్రజలకు వినియోగించుకోవాలని కోరారు. ప్రజారోగ్యమే ధ్యేయంగా వాసవి క్లబ్ ప్రతినిధి అద్దేపల్లి సతీష్ ఈ దుకాణాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ప్రజలందరూ జనరిక్ మందులను వాడాలని కోరారు. సాధారణ మందులు కన్నా సుమారు 70 నుంచి 80 శాతం తక్కువ ధరకే ఈ మందులు అందుబాటులో లభిస్తాయని సతీష్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, దూళిపూడి వెంకటరమణ, టేకుమూడి లక్ష్మణరావు, కట్ట త్రిమూర్తులు, వాడ్రేవు వీరబాబు, వాసంశెట్టి శ్రీనివాస్ రోళ్ల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

## ప్రజా దర్బార్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** కాకినాడ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే ధ్యేయంతో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా కాకినాడలోని ఆయన కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తూ, ప్రజల నుండి అందిన అర్జీలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే 47వ వారానికి చేరుకున్న ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో కాకినాడ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో అర్జీదారులు హాజరై తమ సమస్యలను వినిపించారు. ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం ప్రజల్లో పెరుగుతున్నది. ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామానికి చెందిన దివ్యాంగుల దంపతులు హాజరై, తమకు ప్రభుత్వ పెన్షన్ అందుతున్నప్పటికీ జీవనోపాధి కోసం మార్గదర్శనం చేయాలని వినతిపత్రం సమర్పించారు. అలాగే పెన్షన్లు, రోడ్ల సమస్యలు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో పేరు మార్పులు మరియు చేర్పులు, సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం, ఇంటి స్థలాల కేటాయింపు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అనేక సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారు. అర్జీలను కార్యాలయ ఇన్‌చార్జి మేకా లక్ష్మణ్ మూర్తి, నాయకులు నూటన్ ఆనంద్, గింజాల శ్రీనివాసరావులు స్వీకరించి, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూన్నూరు బాబ్జీ, సిరియాల కొండబాబు, దేవు వెంకన్న, ఐటీడీపీ సభ్యులు పాలిక సతీష్, ఉదయ్ పాల్గొన్నారు.

### ధాన్యం సేకరించే ప్రక్రియను

## అత్యంత పార దర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలి



**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 10:** ప్రస్తుత రబీ సీజన్‌లో రైతుల నుండి ధాన్యం సేకరించే ప్రక్రియను అత్యంత పార దర్శకంగా సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ సూచిం చారు. శు క్రవారం ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల నందు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా తరగతులలో భాగంగా జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి, టెక్నికల్ అసిస్టెంట్లకు సంబంధిత అధికారులకు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు. ధాన్యం సేకరణలో ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్.ఎ.క్యూ నిబంధనల ప్రకారం 17శాంతం కంటే తక్కువ తేమ ఉండేలా చూడటం నాణ్యతను తనిఖీ చేసే విధానంపై సిబ్బం దికి ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చామని డిఎస్ఓ తెలిపారు.ఆన్‌లైన్ పోర్టల్ వినియోగం, రైతుల వివరాల నమోదు, మరియు వ-ఖ్జ ప్రక్రియలో తలెత్తే సాంకేతిక సమస్యల పరిష్కా రంపై సంపూర్ణమైన అవగాహన ను పెంపొందించామన్నారు. ఎలక్ట్రానిక్ తూకంయంత్రాల వినియోగం, తూకం లో తప్పులు దొర్లకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు మరియు గన్నీ బ్యాగుల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.చెల్లింపులు ప్రక్రియకు సంబంధించి ధాన్యం సేకరిం చిన వెంటనే రైతులకు రసీదు అందజేయడం నిర్ణీత సమయంలోగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడటంపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన తాగునీరు, నీడ వర్షం నుండి ధాన్యాన్ని రక్షించేందుకు టార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సిబ్బంది ఎక్కడా అవినీతికి తావులేకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా సేవా భావంతో పనిచేయాలన్నా రు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి ఒక కనీస మద్దతు ధర అందించి అండగా నిలవాల న్నారు.

దళారుల నుండి రైస్ మిల్లర్ల వద్ద నుండి రైతులు మోస పోకుండా చూడాల న్నారు. రైతుల నుండి సరైన సమయంలో కనీసం మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం సేకరణ చేసి రైతుకు అండగా భరోసాగా సిబ్బంది నిలవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం సొమ్ములు 24 గంటల్లోనే రైతు ఖాతాకు జమ చేస్తుందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులను కస్టోడియన్ అధికారులుగా నియమించడం జరిగిందని అందువల్ల ధాన్యం సేకర ణలో వారు కీలక భూమిక నిర్వహిం చాలని సూచించా రు.సాంకేతిక సిబ్బంది డేటా ఎంట్రీ సిబ్బంది కూడా వేతనాల చెల్లింపులో ఏ విధమైన ఇబ్బంది ఉండదని అందువల్ల వారు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహిం చాలని సూచించారు . జిల్లా పౌరస రఫరాల మేనేజర్ పి శ్రీని వాసరావు ప్రసంగిస్తూ శిక్షణా కార్యక్రమాల ద్వారా సిబ్బంది తమ విధులను మరింత నైపుణ్యతతో నిర్వహించా లన్నారు.ధాన్యం కొనుగోలు విధానాలు ప్రభుత్వ మార్గద ర్శకాలు తాజా నియమా లు,విధివిధానాలపై స్పష్ట మైన అవగాహన ఉండా లన్నారు ధాన్యం నాణ్యత ప్రమాణాలు తేమ శాతం, మలినాల శాతం, ధాన్యం వర్గీకరణ వంటి అం శాలపై శాస్త్రీయ విధానాల పట్ల అవగాహన ఉండాలన్నారు డిజిటల్ రికార్డింగ్ ఆన్‌లైన్ ఎంట్రీలు, రైతుల వివరాలు, కొనుగోలు పరిమా ణం, చెల్లింపుల సమాచారం సరిగా నమోదు చేసే విధా నం.తూకం నిల్వ నిర్వహణ ఖచ్చిత మైన తూకం విధా నాలు, గోదాముల నిర్వహణ, నిల్వ భద్రత. రైతులతో సత్సంబంధాలు రైతులకు సమయానికి సేవలు అం దించడం, సమస్యలను వేగంగా పరిష్కరించడం. పారదర్శకత నైతిక విలువలు పాటిస్తూ, ప్రజా నమ్మకాన్ని పెంపొందించడం. అత్యవసర పరిస్థితుల్లో చర్యలు వర్షాలు, తేమ పెరగడం వంటి పరిస్థి తుల్లో తక్షణ చర్యలు తీసుకునే విధానం పై అవగాహన ఉండాల న్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం కొనుగో లు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ పౌరసరఫ రాల అధికారి శరత్ సహాయ మేనేజర్ సృజన తదితరు లు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### గ్రంథాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించిన...

### ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వర వర్మ...




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వర్ రాజు వర్మ (సాయిబాబా రాజు) శుక్రవారం కాకినాడ జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీలు కార్పొరేషన్లు మండలాల నుంచి రావలసిన పన్ను బకాయిలను త్వరితగతిన వసూలు చేసే విధంగా ముందడుగు వేయాలని గ్రంథాలయ ఉద్యోగస్తులను సూచించారు. అలాగే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని గ్రంథాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్య తీసుకోవాలని ఆదేశించారు.

ఈనెల 28వ తేది నుండి జూన్ 6 వరకు నిర్వహించే వేసవి శిక్షణ కేంద్రాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించి శిక్షణ కేంద్రాలకు వచ్చే విద్యార్థి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఆదేశించారు ఉద్యోగస్తులు ప్రతిరోజు తమ హాజరును ముందుగానే నమోదు చేసుకుని రాష్ట్రంలో మన జిల్లా ముందులో ఉండే విధంగా ప్రయత్నించాలని సూచించారు. పుస్తక నిక్షిప్త కేంద్రాల్లో ఎప్పటికప్పుడు పుస్తకాలను భద్రపరచాలని అలాగే ప్రతిరోజు గ్రంథాలయాలకు వచ్చే పాఠకుల సంఖ్యను కూడా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని సూచించారు. విశ్రాంతి ఉద్యోగులకు రావలసిన రాయితులను త్వరితగతిన వచ్చే విధంగా ప్రయత్నిస్తానని ఉద్యోగులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

అలాగే గతంలో 136 కోట్లు బడ్జెట్ ఉంటే ప్రస్తుతం 30 కోట్ల కేటాయించారని దానిపై కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అధ్యక్షులు అందరూ సమీక్షించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఏది ఏమైనా గ్రంథాలయ సంస్థను తన హయాంలో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సతవితాలా ప్రయత్నిస్తానని భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ ఉద్యోగులకు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు మాట్లాడుతూ అధ్యక్షుడు భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లా వ్యాప్తంగా అనేక మార్పులు తీసుకొచ్చారని, జిల్లా గ్రంథాలయం చుట్టుపక్కల ఆయన పదవీ బాధ్యత చేపట్టిన తర్వాత గ్రంథాలయం చుట్టుపక్కల పరిశుభ్రంగా చేయించి జిల్లా గ్రంథాలయానికి రూపు తీసుకొచ్చారని అన్నారు. అలాగే రాబోయే కాలంలో గ్రంథాలయ సంస్థలో ఉన్న ఉద్యోగులందరికీ జీతభత్యాలకు లోటు లేకుండా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటారని తమకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. అనంతరం అధ్యక్షుడు ఈశ్వర్ రాజవరమును సంస్థ ఉద్యోగులందరూ సన్మానించారు. ఈ సమావేశానికి గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ పాలంకి నాగరాజు, ఎం శ్రావ్య, కే కిషోర్, టి సాయి, వెంకట్, ఎస్ రాజు, రాజమహేంద్రవరం సీతంపేట కు చెందిన డి రాజు, జీకే వర్మ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అనసూరి పురుషోత్తం, లంకె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట



## మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 10 :** యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తుకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పిఠాపురం టౌన్ లోని విజేత స్టోర్స్ ఎదురుగా ఉన్న గ్రంథాలయ ప్రాంగణంలో సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో, పోలీసు శాఖ సమన్వయంతో 'మాదకద్రవ్యాలపై అవగాహన' సమావేశం నిర్వహించారు. పోలీసులు మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితాలే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మాదకద్రవ్యాల సరఫరా లేదా వినియోగంపై ఏవైనా అనుమానాస్పద సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలపాలని కోరారు. ప్రజల సహకారంతోనే మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలను వివరించారు. యువత చదువు, క్రీడలు వంటి సానుకూల అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. సహృదయ మిత్రమండలి సభ్యులు, స్థానిక యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బొద్దవరంలో ప్రజాదర్బార్

### - ఎమ్మెల్యే యనమల దివ్య



**కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 10..** ఎన్నికల ముందు మీ ఇంటికి వచ్చా..మీ బిడ్డగా ఆశ్వీరదించారు. భారీ మెజారిటీతో గెలిపించారు. ఎమ్మెల్యే హోదాలో మీ సమస్యలను పరిష్కరించే బాధ్యతలను భుజాన వేసుకుని మీ సమస్యలకు పరిష్కార మార్గం చూపించేందుకు మీ ఊరికి వచ్చానని ప్రభుత్వ విఫ్ యనమల అన్నారు.కోటనందూరు మండలం బొద్దవరంలో సీనియర్ నేత గాడి రాజబాబు పర్యవేక్షణలో మండల టీడీపీ అధ్యక్షుడు పోతల సూరిబాబు అధ్యక్షతన ప్రజా దర్బార్ జరిగింది. సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య గ్రామస్థులు బ్రహ్మరథం పట్టారు.అనంతరం మండల అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వినతులు స్వీకరించిన ఆమె చాలా వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ తన హయాంలో బొద్దవరంలో 55 లక్షలతో సిమ్మెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని రెండవ ఫేస్ లో డ్రైన్లకు ప్రాధాన్యత ఇస్తామని స్మశాన వాటిక అభివృద్ధి కి ఖచ్చితంగా నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.నాన్నగారి హయాంలో శాంతియుత సుపరిపాలన అందించారని అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడ ప్రజలకు జవాబుదారీ తనంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నానని ఆమె అన్నారు.అనంతరం స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మండలానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు 8లక్షల 50 వేల చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు పెంటకోట భాస్కర సత్యనారాయణ, డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు, గొర్లి అచ్చియ్య నాయుడు, దంతులూరి చిరంజీవి రాజు, స్థానిక నాయకులు కేంటిన్ నాయుడు,వేగి గోపీనాథ్, గెడ్డం కొండయ్య నాయుడు,మల్ల వీరబాబు, సూరిశెట్టి అభిషేక్, కె.గణేష్,డి.గోవిందు,ఎన్.శ్రీను, జి.సత్యనారాయణ,వేగి నూకరాజు,నందిక దేవత,ఆడారి వెంకట రమణమూర్తి, వై లక్ష్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణం పూర్తయిన ఆయుష్ హాస్పిటల్ తక్షణమే ప్రారంభించాలి

## హాస్పిటల్ ప్రక్కనే ఆయుర్వేద కళాశాల నిర్మించాలి - జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** కాకినాడ నగరంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన ఆయుష్ హాస్పిటల్ తక్షణమే ప్రారంభించాలని, హాస్పిటల్ ప్రక్కనే ఆయుర్వేద కళాశాల నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జి , జి. బేబిరాణి, నగర కమిటీ సభ్యుడు కె. సత్తిరాజు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో కాకినాడ నగరంలో 50 పడకల ఆయుష్ హాస్పిటల్ నిర్మించడం అభినందనీయమన్నారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నామన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం వృధా కాకుండా తక్షణమే హాస్పిటల్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా హాస్పిటల్ ప్రక్కనే ఆయుర్వేద కళాశాల నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయుర్వేద కళాశాల పిఠాపురంలో మంజూరైందని ప్రక్కదోవ పట్టించే ప్రకటనలు ఆపాలన్నారు. పిఠాపురం ఆయుర్వేద కళాశాల నిర్మించాలని భావిస్తున్న స్థలం ఇప్పటికే ప్రజలకు ఇళ్ళ స్థలాలు గా ఇవ్వడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే వర్మ సంస్థ అయిన ఎస్.వి.ఎస్. కన్స్ట్రక్షన్ కి భూమి కేటాయించాలని టూరిజం శాఖను ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ. నెంబర్.17 తేదిన మార్చి .16తేది న విడుదల చేయడం జరిగిందన్నారు. టూరిజం అభివృద్ధి కాకినాడ బీచ్ ప్రాంతంలో చేస్తే ఎవరికి అభ్యంతరం ఉండదన్నారు. కోట్ల రూపాయల భూములు అనుయాయులకు దారాదత్తం చేయడం దారుణమన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రభుత్వ భూములపై ఆయా పార్టీల పెద్దల కన్ను పడుతుందన్నారు. ఆయుష్ హాస్పిటల్ ప్రక్కన స్థలంలో చెట్టు నరికేసారని ఇప్పటివరకు దానిపై ఏ అధికారి స్పందించలేదన్నారు. తక్షణమే హాస్పిటల్ ప్రారంభించాలని, హాస్పిటల్ ప్రక్కనే ఆయుర్వేద కళాశాల నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లా అధికారులు ఈ విషయంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు కె. నాగజ్యోతి, నాగాబత్తుల సూర్యనారాయణ, మలక వెంకటరమణ లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమళ్ళ పద్మ, కె. వీరబాబు, అనపర్తి ఏడుకొండలు, జి. ప్రసాద్, ఓ. శ్రీనివాస్, షంషుద్దీన్, టి. రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యుసీయూకే వార్షికోత్సవ వేడుకలు




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** జెఎన్టియుకె ప్రాంగణంలో శుక్రవారం అలూమ్ని ఆడిటోరియం నందు యుసిఇకె వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విచ్చేయగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ఎకె.ప్రసాద్, రెక్టార్ ప్రొ.పి. సుబ్బారావు, ఓఎస్ ప్రొ.డి. కోటేశ్వరరావులు వేదికనలంకరించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.కె. పద్మరాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, ప్రొ.ఎం.స్వరూపారాణి కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ తన కాలేజీ రోజుల అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థుల ప్రధాన బాధ్యత చదువు అని, ప్రపంచం ఎంతో పోటీతో కూడుకున్నదని అన్నారు. కృత్రిమ మేధస్సు (ఏ ఇ )కారణంగా ఉద్యోగ రంగంలో మార్పులు వస్తున్నాయని, అందుకు అనుగుణంగా విద్యార్థులు పరిశ్రమలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో సమయాన్ని వృథా చేయకుండా, నిజజీవిత సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కేవలం సబ్జెక్ట్ జ్ఞానం కాకుండా, దాన్ని ప్రాయోగికంగా ఎలా వినియోగిస్తామనే దానిపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యత గల పౌరుడిగా, ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలను సృష్టించే వ్యక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.

ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ కె. ప్రసాద్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు మన దైనందిన జీవితంలో భాగమైందని పేర్కొన్నారు. క్వాంటం టెక్నాలజీస్, అడిటివ్ మాన్యుఫాక్చరింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత ముఖ్యమని చెప్పారు. బహుశాఖ సాంకేతిక పరిజ్ఞానం ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు సిలబస్ కే పరిమితం కాకుండా, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత మరియు ఆవిష్కరణ దిశగా తమ మెదడును శిక్షణ పొందించాలని సూచించారు.ప్రిన్సిపాల్ ప్రొ. కె. పద్మరాజు కళాశాల వార్షిక నివేదికను, కోర్సుల వివరాలు, విద్యార్థులకు అందించే స్కాలర్షిప్స్ తదితర వివరాలను తెలియజేశారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిథులు సర్టిఫికెట్లను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, విభాగాధిపతులు, మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### నేదునూరు పంచాయతీ ప్రత్యేకాధికారిగా

# తహసిల్దార్ విద్యాపతి బాధ్యతలు స్వీకరణ



**అయినవిల్లి( మనసులో మాట) ఏప్రిల్ 10:** అయినవిల్లి మండలంలో గల నేదునూరు పంచాయతీ ప్రత్యేక అధికారిగా అయినవిల్లి మండల తహసిల్దార్ విద్యాపతి శుక్రవారం బాధ్యత స్వీకరించారు .ఈ సందర్భంగా నేదునూరు ఎంపిటీసీలు కల్లేపల్లి సుబ్బరాజు ఇందుగుల వెంకటరామయ్య,సొసైటీ అధ్యక్షుడు వర్రే శ్రీ నివాస్ జనసేన నాయకులు గెంజి వీరన్న బాబు కాకిలేటి సత్తిబాబు మాజీ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వరరావు తమ్మ న శ్రీనివాస్ సెక్రటరీ అన్వర్లు పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోగల సచివాలయం 1,2 సిబ్బందిని తాహసిల్దార్ విద్యాపతికి సెక్రటరీ అన్వార్ పరిసయం చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ విద్యాపతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారిగా ఇదే ప్రథమంగా బాధ్యతలు స్వీకరించానని గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు నాయకులు గ్రామ పెద్దలు నా దృష్టి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. పంచాయతీ సిబ్బంది విధుల్లో ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండాలని వారికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పినిపే ఉమ పినిపే ప్రభుదాస్ పంబల ఆదినారాయణ పంచాయతి సిబ్బంది గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 3.5 కోట్లతో రహదారి నిర్మాణం..

# నాణ్యత శూన్యం!

**- నాణ్యతలేని రోడ్లు తొలగించారా?..**
**లేక కేవలం పైపైనే కవరింగా??**

**- డీఈఈ, జేఈ ఆదేశాలు నీటి మూటలేనా..**

**- వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్‌పై ఆరోపణలు వాస్తవాలేనా?**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 10:** రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు ప్రాంతంలో నిర్మిస్తున్న ఆర్ అండ్ బీ రహదారి నిర్మాణ పనులపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకోకుండా మొక్కుబడిగా నిర్మాణ పనులు కొనసాగిస్తుండటం పట్ల స్థానికుల ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయి. రెండు రోజుల క్రితం ప్రారంభమైన ఈ పనుల్లో నాణ్యతా లోపాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పందించిన జూనియర్ ఇంజనీర్ సిద్ధార్థ్.. బొమ్మూరు అంబేద్కర్ విగ్రహం సెంటర్ నుండి విద్యుత్తు కార్యాలయం వరకూ జరుగుతున్న పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో వెంటనే పనులు నిలిపివేయాలని వర్క్ ఇన్స్పెక్టర్, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఎక్కడైతే నాణ్యత లేకుండా రహదారి వేశారో ఆ ప్రాంతంలో పూర్తిగా తొలగించి, కొత్తగా నిర్మించాలని సూచించారు. అయితే ఆ ఆదేశాలను పట్టించుకోకుండా కేవలం పైపైనే రహదారికి కవరింగ్ ఇచ్చి పనులు కొనసాగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం కూడా పరిస్థితి మారకపోవడంతో స్థానికులు మీడియాను ఆశ్రయించారు.

**ఆరోపణలు ఎదుర్కొంటున్న వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్..**

జేఈ సిద్ధార్థ్ ఇచ్చిన ఆదేశాల తర్వాత కూడా రోడ్డు పరిస్థితి అలాగే ఉందని ప్రశ్నించగా, వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్ "పని పూర్తయింది" అంటున్నారు. కానీ స్థానికులు పంపిన వీడియోలు వాస్తవాలను చెప్పకనే చెబుతున్నాయి. ఇదే విషయాన్ని మీడియా ప్రశ్నించగా.. "పైపైన శుభ్రం చేశాం, మధ్యాహ్నానికి పూర్తిగా తొలగిస్తాం" అని చెప్పారు. "ఇప్పుడు వేరే చోట పనులు మొదలుపెట్టాం, మీకు తెలియని విషయం ఏమీ కాదు.." అంటూ వ్యాఖ్యానించటం నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో..రహదారి నిర్మాణాలలో నాణ్యత కూడా అంతే అనేది స్పష్టమవుతోంది. తప్పులు జరిగితే కాంట్రాక్టర్ బాధ్యత అని చెబుతూ.. తాను మాత్రం నిజాయితీగా పనిచేస్తున్నానని తెలిపారు. అయితే పనులు పూర్తయ్యాయని చెప్పి ఫొటోలు పంపుతానని చెప్పినప్పటికీ, తరువాత "ఫొటోలు తీయడం మర్చిపోయాను" అని చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో, శ్యామ్‌పై వచ్చిన ఆరోపణలు నిజమా కాదా అన్నది ఉన్నతాధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండు చేస్తున్నారు.

**డీఈఈ మను వివరణ..**

ఈ ఘటనపై డీఈఈ మను మాట్లాడుతూ "తప్పు జరిగిన రోజున నేను అక్కడ లేను. నా అనుమతి లేకుండా ఎటువంటి మిక్సింగ్ బయటకు రాదు. ఆ రోజు కాన్ఫరెన్స్ ఉండడంతో వర్క్ ఇన్స్పెక్టర్‌కు బాధ్యతలు అప్పగించాను" అని తెలిపారు. మొదటి రెండు లారీల మిక్సింగ్ సరిగా లేకపోవడం వాస్తవమేనని అంగీకరించారు. ఇకపై కొవ్వూరు నుంచి మిక్సింగ్ తీసుకురావాలని నిర్ణయించామని చెప్పారు. మూడు కోట్లకు పైగా వ్యయంతో, సుమారు 7 కిలో మీటర్ల మేర నిర్మిస్తున్న ఈ రోడ్డులో నాణ్యత లోపాలు ఉంటే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. నాణ్యత లేని రోడ్లు ప్రమాదాలకు దారితీసే అవకాశముందని కూడా హెచ్చరించారు. నేను లేను..మీటింగ్ కు వెళ్ళానని అధికార్లు తప్పించుకుంటే సరిపోదు. మూడున్నర కోట్ల అభివృద్ధి పనులకు అధికారులూ బాధ్యత వహించాలనేది ప్రజల డిమాండు. ఈ రహదారి పనులు పూర్తయ్యాయని అధికార్లు, కాంట్రాక్టర్లు చేతులు దులుపేసుకోవచ్చు కానీ..ప్రజలు మాత్రం పూర్తి స్థాయిలో పటిష్ఠమైన నిర్మాణం జరగాలని కోరుతున్నారు. ఈ విషయంలో ఎంత వరకైనా వెళతామని..అవసరమైతే సీఎం, డీసీఎం దృష్టికి తీసుకు వెళతామని..స్పందించకుంటే..ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకొస్తాం

**- ఎమ్మెల్యే యనమల దివ్య**



**కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 10..** గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకొస్తామని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య చెప్పారు. సీనియర్ నేత గాడి రాజబాబు పర్యవేక్షణలో మండల టీడీపీ అధ్యక్షుడు పోతల సూరిబాబు ఆధ్వర్యంలో కోటనందూరు మండలంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి లతో కలిసి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే యనమల దివ్య విచ్చేసారు. మండల కేంద్రం కోటనందూరు హైస్కూల్ ప్రాంగణంలో 2 కోట్ల 40 లక్షలతో నిర్మించిన కస్తూర్బా హాస్టల్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కేఈ చిన్నయ్య పాలెంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకంరెడ్డి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య కొత్తగా నిర్మించిన సిమ్మెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాలకు అన్ని మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు పెంటకోట భాస్కర సత్యనారాయణ, పెనుముచ్చు నాగేశ్వరరావు, గొర్లి అచ్చియ్య నాయుడు, దంతులూరి చిరంజీవి రాజు, డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు, అంకంరెడ్డి బుల్లి బాబు, బంటుపల్లి వెంకటేశ్వరరావు,సామినీడు కృష్ణార్జున, వాసం నాగేశ్వరరావు, బోడపాటి సత్యనారాయణ,షేక్ నవాబ్ జానీ, సుర్ల సావిత్రి, బైలపూడి శ్రీరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మూడు గంటల వ్యవధిలో పోగొట్టుకున్న బంగారాన్ని తిరిగి అప్పగించిన జగ్గంపేట పోలీసులు



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 10 ..** కాకినాడ జిల్లా జగ్గంపేటకు చెందిన మహిళ తన కుమారుడితో శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి సామర్లకోట రైల్వే స్టేషన్ కు వచ్చారు. అయితే ఆమె సామర్లకోట రైల్వే స్టేషన్ నుంచి వారి స్వగ్రామం జగ్గంపేటకు ఆటోలో బయలుదేరి గమ్యస్థానమైన జగ్గంపేట చేరుకున్నారు. అయితే ఇదిలా ఉండగా వారు ఆటో దిగి కొంత దూరం వచ్చిన తర్వాత ఆటోలో వారి యొక్క బ్యాగు మర్చిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆ బ్యాగ్ లో దుస్తులతో పాటు సుమారు నాలుగు లక్షల 50 వేలు విలువగల 34 గ్రాములు బంగారు వస్తువులు ఉండడంతో ఆమె శుక్రవారం మధ్యాహ్నం జగ్గంపేట పోలీసులను ఆశ్రయించారు. దీనిపై తక్షణం స్పందించి కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఇన్చార్జి డిఎస్పి సత్యనారాయణ పర్యవేక్షణలో జగ్గంపేట సిఐ బి. తిరుపతిరావు జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు రెండు బృందాలుగా ఏర్పడి ఆటో ఆచూకీ కోసం రంగంలోకి దిగారు. జగ్గంపేట పోలీస్ స్టేషన్ లోని సిసి ఫుటేజ్, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సీసీ కెమెరాలు, దేవి సెంటర్లోని సీసీ కెమెరాలు, కాకినాడ రోడ్ లోని కాట్రావులపల్లి గ్రామంలో ఉన్న ప్రధాన సీసీ కెమెరాల ఫుటేజ్ లను క్షుణ్ణంగా పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఆటోను గుర్తించారు. కేవలం మూడు గంటల వ్యవధిలో కేసును చేదించి, ఆటోలో ఉన్నటువంటి ఆ బ్యాగును, బ్యాగ్ లోని విలువైన బంగారం వస్తువులను ఆ యొక్క మహిళకు జగ్గంపేట పోలీసులు అప్పగించారు. దీంతో గంటల వ్యవధిలో పోగొట్టుకున్న బంగారం తిరిగి దక్కించుకోవడంతో ఆ మహిళ హర్షం వ్యక్తం చేస్తూ కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ జగ్గంపేట పోలీస్ సేవలకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోలలో, బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు మీ యొక్క విలువైన వస్తువుల పట్ల అజాగ్రత్తగా ఉండరాదని జగ్గంపేట సిఐ తిరుపతరావు సూచించారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ కి ఎటువంటి అదనపు ఆయిల్ కోసం ట్యాంకులు అనుమతులు లేవు...

**- కాకినాడ జిల్లా ఉప రవాణా కమిషనర్**






**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 10..** ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ బస్సులను తనిఖీ చేయు సందర్భములో రెండు బస్సుల యందు అడిషనల్ ఆయిల్ ట్యాంక్స్ ఎటువంటి పరిమితులూ లేకుండా ప్రమాద కరంగా ఈ బస్సుల యందు బిగించబడి యున్నవి వాహనములో ప్యాసింజర్లు బెంగుళూరు మరియు తిరువన్నమలైకు ప్రయాణం చేయుచున్నట్లుగా గుర్తించడమైనది. ఈ వాహనములు ఆర్ టీ సీ కాంప్లెక్స్ నందు భద్రపరచడమైనది. తద్వారా వాహన యజమానులు యానంలో డీజిల్ లీటరుకు 10 రూపాయలు తక్కువగా దొరుకుతుందననే కాంక్షతో వాహనంలో అధిక డీజిల్ నింపుకొని ప్రమాదాలు జరుగుటకు అవకాశము కల్పించి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుచున్నారు. ప్రతీ ఒక్క వాహనమునకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారము నిర్ణీత పరిధిలో ఎమర్జెన్సీ, ఎగ్జిట్, సేఫ్టీ నియమాలను ఖచ్చితముగా పాటించాలని అలా లేని వాహనాలను ఖచ్చితంగా నిర్బంధిస్తాము అని తెలియజేయడమైనది.